147

భారత ప్రభుత్వము

శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

(శాసన నిర్మాణ విభాగము)

सत्यमेव जयते

# న్యాయ సేవల ప్రాధికార సంస్థల చట్టము, 1987

## (1987లోని 39వ చట్టము)

[1 జూన్, 2012న ఉన్నట్లుగా]

# The Legal Services Authorities Act, 1987

[Act No. 39 of 1987]

[As on 1st June, 2012]

భారత ప్రభుత్వము తరఫున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే
ప్రభుత్వ సచివాలయ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించి ప్రచురించబడినది.

2012

మూల్యము : రూ. 7.00

# అవతారిక

ఈ ముద్రణలో జూన్ 1, 2012న ఉన్నట్లుగా న్యాయ సేవల ప్రాధికార సంస్థల చట్టము, 1987 (1987లోని 39వ చట్టము) యొక్క ప్రాధికృత తెలుగు పాఠము కలదు. ఈ పాఠమును 13 జూన్, 2012 తేదీగల భారత రాజపత్రము అసాధారణ భాగము XVI, అనుభాగము 1, సంఖ్య 2, సంపుటము 21లో 1 నుండి 29 వరకు గల పుటలలో ప్రచురించడమైనది.

ఈ తెలుగు పాఠమును, రాష్ట్రపతి ప్రాధికారమునననుసరించి ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఎ) క్రింద ప్రచురించడమైనది. అట్లు ప్రచురించిన మీదట, ఈ అనువాదము ఆ చట్టమునకు ప్రాధికృత తెలుగు పాఠమైనది.

న్యూ ఢిల్లీ,
తేదీ: 28 జూన్, 2012.

వి.కె. భాసిన్,
కార్యదర్శి, భారత ప్రభుత్వము.

# PREFACE

This edition of The Legal Services Authorities Act, 1987 [Act No.39 of 1987] as on June 1, 2012 contains the authoritative text of that Act in Telugu which was published in the Gazette of India Extraordinary Part XVI, Section 1, No.2, Vol. 21, dated 13th June, 2012 on pages from 1 to 29.

This Telugu text was published under the authority of the President under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 and on such publication it became the authoritative text of that Act in Telugu.

New Delhi,
Dated: 28th June, 2012.

V.K. BHASIN,
Secretary to Govt. of India.

# న్యాయ సేవల ప్రాధికార సంస్థల చట్టము, 1987

## (1987లో 39వ చట్టము)

## పరిచ్ఛేద క్రమము


పరిచ్ఛేదము — పుట

### అధ్యాయము - I
### ప్రారంభిక

1. సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము. ... 1
2. నిర్వచనములు. ... 1

### అధ్యాయము - II
### జాతీయ న్యాయ సేవల ప్రాధికార సంస్థ.

3. జాతీయ న్యాయ సేవల ప్రాధికార సంస్థ ఏర్పాటు. ... 3
3-ఏ. సర్వోన్నత న్యాయస్థాన సేవల కమిటీ. ... 4
4. కేంద్ర ప్రాధికార సంస్థ యొక్క కృత్యములు. ... 5
5. కేంద్ర ప్రాధికార సంస్థ ఇతర ఏజెన్సీలతో సమన్వయ పూర్వకముగా పనిచేయుట. ... 7

### అధ్యాయము - III
### రాజ్య న్యాయ సేవల ప్రాధికార సంస్థ.

6. రాజ్య న్యాయ సేవల ప్రాధికార సంస్థ ఏర్పాటు. ... 7
7. రాజ్య ప్రాధికార సంస్థ యొక్క కృత్యములు. ... 7
8. రాజ్య ప్రాధికార సంస్థ ఇతర ఏజెన్సీలు, మొదలగు వాటితో సమన్వయ పూర్వకముగా మరియు కేంద్ర ప్రాధికార సంస్థ ఇచచిన ఆదేశములకు లోబడి పనిచేయుట. ... 9
8-ఏ. ఉన్నత న్యాయస్థాన న్యాయ సేవల కమిటీ. ... 9
9. జిల్లా న్యాయ సేవల ప్రాధికార సంస్థ. ... 10
10. జిల్లా ప్రాధికార సంస్థ కృత్యములు. ... 12
11. జిల్లా ప్రాధికార సంస్థ ఇతర ఏజెన్సీలతో సమన్వయ పూర్వకముగా మరియు కేంద్ర ప్రాధికార సంస్థ మొదలగునవి ఇచ్చిన ఆదేశములకు లోబడి పనిచేయుట. ... 12
11-ఏ. తాలూకా న్యాయ సేవల కమిటీ. ... 12

11-బీ. తాలూకా న్యాయ సేవల కమిటీ కృత్యములు. ... 13

అధ్యాయము - IV

న్యాయ సేవలను పొందుటకు హక్కు.

12. న్యాయ సేవలను అందించుటకు నిర్ణయించిన ప్రమాణములు. ... 13
13. న్యాయ సేవలను పొందుటకు హక్కు. ... 14

అధ్యాయము - V

ఆర్థిక విషయములు, అక్కౌంట్లు, ఆడిటు.

14. కేంద్ర ప్రభుత్వముచే గ్రాంట్లు. ... 14
15. జాతీయ న్యాయ సహాయనిధి. ... 14
16. రాజ్య న్యాయ సహాయ నిధి. ... 15
17. జిల్లా న్యాయ సహాయ నిధి. ... 15
18. అక్కౌంట్లు మరియు ఆడిటు. ... 16

అధ్యాయము - VI

లోక్ అదాలత్‌లు.

19. లోక్ అదాలత్‌ల ఏర్పాటు. ... 17
20. లోక్ అదాలత్‌లచే కేసుల సంజ్ఞానము. ... 18
21. లోక్ అదాలత్ యొక్క అధినిర్ణయము. ... 19
22. లోక్ అదాలత్‌ల అధికారములు. ... 20

అధ్యాయము - VI ఏ

వివాదపూర్వ రాజీ మరియు పరిష్కారము.

22 ఏ. నిర్వచనములు. ... 20
22 బీ. శాశ్వత లోక్ అదాలత్‌ల ఏర్పాటు. ... 21
22 సీ. శాశ్వత లోక్ అదాలత్ కేసులను సంజ్ఞేయము చేయుట. ... 21
22 డీ. శాశ్వత లోక్ అదాలత్ ప్రక్రియ. ... 23
22 ఈ. శాశ్వత లోక్ అదాలత్ అధినిర్ణయం అంతిమమైనది. ... 23

## అధ్యాయము - VII

## వివిధములు.


23. ప్రాధికార సంస్థలు, కమిటీలు మరియు లోక్ అదాలత్‌ల సభ్యులు మరియు సిబ్బంది పబ్లిక్ సేవకులై ఉండుట. ... 24

24. సద్భావముతో తీసుకొనిన చర్యకు రక్షణ. ... 24

25. చట్టమును అధిగమించు ప్రభావమును కలిగి యుండుట. ... 25

26. చిక్కులను తొలగించు అధికారము ... 25

27. నియమములు చేయుటకు కేంద్ర ప్రభుత్వము యొక్క అధికారము. ... 25

28. నియమములు చేయుటకు రాజ్య ప్రభుత్వము యొక్క అధికారము. ... 26

29. నియమములు చేయుటకు కేంద్ర ప్రాధికార సంస్థ యొక్క అధికారము. ... 28

29 ఏ. నియమములు చేయుటకు రాజ్య ప్రాధికార సంస్థ యొక్క అధికారము. ... 28

30. నియమములను మరియు వినియమములను ఉంచుట. ... 29


J-107-2

# న్యాయ సేవల ప్రాధికార సంస్థల చట్టము, 1987

## (1987లో 39వ చట్టము)

[11 అక్టోబరు, 1987]

**ఏ పౌరునిగాని ఆర్థికపరమైన లేక ఇతర అశక్తతల కారణంగా న్యాయం పొందే అవకాశాలు మృగ్యం కాకుండా చూచుటకుగాను, సమాజంలోని బలహీన వర్గాలకు ఉచిత మరియు సమర్థవంతమైన న్యాయ సేవలను సమకూర్చుటకును, సమాన అవకాశ ప్రాతిపదికపై న్యాయ వ్యవస్థ నిర్వహణ న్యాయపాలనను మెరుగుపరచునట్లు లోక్ అదాలత్ లను వ్యవస్థీకరించుటకును న్యాయ సేవల ప్రాధికార సంస్థలను ఏర్పాటు చేయుటకైన చట్టము.**

భారత గణ రాజ్యము యొక్క ముప్పది ఎనిమిదవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

### అధ్యాయము - I

### ప్రారంభిక

సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

1.(1) ఈ చట్టమును న్యాయ సేవల ప్రాధికార సంస్థల చట్టము, 1987 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, జమ్మూ-కాశ్మీరు రాజ్యము మినహా యావత్ భారత దేశమునకు విస్తరించును.

(3) ఇది, కేంద్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీ నుండి అమలులోనికి వచ్చును; మరియు ఈ చట్టము యొక్క వేరువేరు నిబంధనల కొరకు మరియు వేరువేరు రాజ్యముల కొరకు వేరువేరు తేదీలను నియతము చేయవచ్చును, మరియు ఏదేని రాజ్యమునకు సంబంధించి ఈ చట్టము యొక్క ఏదేని నిబంధన ప్రారంభమునకైన ఏదేని నిర్దేశమును ఆ రాజ్యములో ఆ నిబంధన యొక్క ప్రారంభమునకైన నిర్దేశముగా భావించవలెను.

నిర్వచనములు.

2.(1) ఈ చట్టములో సందర్భమునుబట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప,-

(ఎ) "కేసు" అను పదమునందు న్యాయస్థానము సమక్షమున ఉన్న దావా లేక ఏదేని ప్రొసీడింగు చేరియుండును;

(ఎఎ) "కేంద్ర ప్రాధికార సంస్థ" అనగా 3వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన జాతీయ న్యాయ సేవల ప్రాధికార సంస్థ అని అర్థము;

(ఎఎ) "న్యాయస్థానము" అనగా సివిలు, క్రిమినలు లేక రెవిన్యూ న్యాయ స్థానము అని అర్థము మరియు ఈ పదపరిధియందు తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనము క్రింద, న్యాయిక లేక న్యాయిక సదృశ్యమైన కృత్యములను నిర్వహించుటకు ఏర్పాటు చేయబడిన ఏదేని ట్రిబ్యునలు లేక ఏదేని ఇతర ప్రాధికార సంస్థ చేరియుండును;

(బి) "జిల్లా ప్రాధికార సంస్థ" అనగా 9వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన జిల్లా న్యాయ సేవల ప్రాధికార సంస్థ అని అర్థము;

(బిబి) "ఉన్నత న్యాయస్థాన న్యాయ సేవల కమిటీ" అనగా 8-ఏ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన ఉన్నత న్యాయస్థాన న్యాయ సేవల కమిటీ అని అర్థము;

(సి) "న్యాయ సేవలు" అను పదబంధ పరిధియందు ఏదేని న్యాయస్థానము లేక ఇతర ప్రాధికార సంస్థ లేక ట్రిబ్యునలు సమక్షమున ఏదేని కేసును లేక ఇతర శాసనిక చర్యను నిర్వహించుటలో ఏదేని సేవను అందించుట మరియు ఏదేని శాసనిక విషయముపై సలహా ఇచ్చుట చేరియుండును;

(డి) "లోక్ అదాలత్" అనగా అధ్యాయము VI క్రింద ఏర్పాటు చేయబడిన లోక్ అదాలత్ అని అర్థము;

(ఈ) "అధిసూచన" అనగా రాజపత్రములో ప్రచురించబడిన అధిసూచన అని అర్థము;

(ఎఫ్) "విహితపరచిన" అనగా ఈ చట్టము క్రింద చేసిన నియమముల ద్వారా విహితపరచిన అని అర్థము;

(ఎఫ్ఎఫ్) "వినియమములు" అనగా ఈ చట్టము క్రింద చేయబడిన వినియమములు అని అర్థము;

(జి) "పథకము" అనగా ఈ చట్టము యొక్క ఏవేని నిబంధనలను అమలు పరచు నిమిత్తము కేంద్ర ప్రాధికార సంస్థ, రాజ్య ప్రాధికార సంస్థ లేక జిల్లా ప్రాధికార సంస్థచే రూపొందించబడిన ఏదేని పథకము అని అర్థము;

(హెచ్) "రాజ్య ప్రాధికార సంస్థ" అనగా 6వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన రాజ్య న్యాయ సేవల ప్రాధికార సంస్థ అని అర్థము;

(ఐ) "రాజ్య ప్రభుత్వము" అను పదమునందు సంవిధానము యొక్క 239వ అనుచ్ఛేదము క్రింద రాష్ట్రపతిచే నియమించబడిన సంఘ రాజ్య క్షేత్రము యొక్క అడ్మినిస్ట్రేటరు చేరియుండును;

(జె) "సర్వోన్నత న్యాయస్థాన న్యాయ సేవల కమిటీ" అనగా 3-ఏ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన సర్వోన్నత న్యాయస్థాన న్యాయ సేవల కమిటీ అని అర్థము;

(కె) "తాలూకా న్యాయ సేవల కమిటీ" అనగా 11-ఏ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన తాలూకా న్యాయ సేవల కమిటీ అని అర్థము;

(2) ఏదేని ఇతర శాసనము లేక అందలి ఏదేని నిబంధనకు ఈ చట్టములోని ఏదేని నిర్దేశమును, అట్టి శాసనము లేక నిబంధన అమలులో లేని ప్రాంతమునకు సంబంధించి తత్సమానమైన శాసనము లేక తత్సమాన శాసనము యొక్క సంబంధిత నిబంధన ఏదేని ఆ ప్రాంతములో అమలులో ఉన్నచో దాని యొక్క నిర్దేశముగా అన్వయించుకొనవలెను.

## అధ్యాయము - II
## జాతీయ న్యాయ సేవల ప్రాధికార సంస్థ

జాతీయ న్యాయ సేవల ప్రాధికార సంస్థ ఏర్పాటు.

3.(1) కేంద్ర ప్రభుత్వము ఈ చట్టము క్రింద కేంద్ర ప్రాధికార సంస్థకు ఒసగబడిన లేక అప్పగించబడిన అధికారములను వినియోగించుటకు మరియు కృత్యములను నిర్వర్తించుటకుగాను జాతీయ న్యాయ సేవల ప్రాధికార సంస్థ అనబడు ఒక నికాయమును ఏర్పాటు చేయవలెను.

(2) కేంద్ర ప్రాధికార సంస్థ ఈ క్రింది వారితో కూడియుండవలెను, వారెవరగా,-

(ఎ) భారత ప్రధాన న్యాయమూర్తి - ఈయన పేట్రన్-ఇన్-ఛీఫ్ గా ఉండును;

(బి) రాష్ట్రపతి భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించి నామ నిర్దేశము చేయు పదవిలోనున్న లేక పదవీ విరమణ చేసిన సర్వోన్నత న్యాయస్థాన న్యాయమూర్తి - ఈయన కార్యనిర్వాహక ఛైర్మనుగా ఉందురు; మరియు

(సి) కేంద్ర ప్రభుత్వము, భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించి నామ నిర్దేశము చేయునట్టి ఇతర సభ్యులు, వీరు ఆ ప్రభుత్వముచే విహితపరచ-బడునంతమంది ఉండి అట్టి అనుభవము మరియు అర్హతలు కలిగియుండ వలెను.

(3) కేంద్ర ప్రభుత్వము, భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించి కేంద్ర ప్రాధికార సంస్థ సభ్య-కార్యదర్శిగా, తాము విహితపరచునట్టి అనుభవము, అర్హతలు కలిగి యున్న వ్యక్తిని నియమించవలెను. అతడు కేంద్ర ప్రాధికార సంస్థ కార్య నిర్వాహక ఛైర్మను క్రింద, కేంద్ర ప్రభుత్వము విహితపరచునట్టి లేక ఆ ప్రాధికార సంస్థ కార్యనిర్వాహక ఛైర్మను తనకు అప్పగించునట్టి అధికారములను వినియోగించవలెను మరియు అట్టి కృత్యములను నిర్వర్తించవలెను.

(4) కేంద్ర ప్రాధికార సంస్థ సభ్యుల మరియు సభ్య-కార్యదర్శి యొక్క పదవీ కాలావధి మరియు అందుకు సంబంధించిన ఇతర షరతులు, కేంద్ర ప్రభుత్వము భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించి విహితపరచినట్టివిగా ఉండవలెను.

(5) కేంద్ర ప్రాధికార సంస్థ ఈ చట్టము క్రింద తమ కృత్యములను సమర్థవంతముగా నిర్వహించుటకుగాను భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించి కేంద్ర ప్రభుత్వముచే విహితపరచబడునంతమంది అధికారులను, ఇతర ఉద్యోగులను నియమించవచ్చును.

(6) కేంద్ర ప్రాధికార సంస్థ యొక్క అధికారులు మరియు ఇతర ఉద్యోగులు, కేంద్ర ప్రభుత్వము, భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించి విహితపరచునట్టి జీత భత్యములను పొందుటకు హక్కు కలిగియుందురు మరియు అట్టి ఇతర సేవా షరతులకు లోబడి యుందురు.

(7) కేంద్ర ప్రాధికార సంస్థ యొక్క సభ్య-కార్యదర్శి, అధికారులు మరియు ఇతర ఉద్యోగులకు చెల్లించవలసిన జీతభత్యములు మరియు పింఛనులతో సహా, కేంద్ర ప్రాధికార సంస్థ యొక్క పరిపాలనా వ్యయములన్నింటిని భారత సంచిత నిధి నుండి భరించవలెను.

(8) కేంద్ర ప్రాధికార సంస్థ యొక్క అన్ని ఉత్తరువులను, నిర్ణయములను ఆ ప్రాధికార సంస్థ యొక్క సభ్య-కార్యదర్శి లేక కార్యనిర్వాహక ఛైర్మనుచే తగువిధముగా ప్రాధికారమొసగబడిన ఎవరేని ఇతర అధికారి అధిప్రమాణీకరించవలెను.

(9) కేంద్ర ప్రాధికార సంస్థ యొక్క ఏ చర్యగాని లేక ఏ ప్రొసీడింగుగాని, కేంద్ర ప్రాధికార సంస్థలో ఏదేని ఖాళీ ఉన్నదను లేక దాని ఏర్పాటులో ఏదేని లోపమున్నదను కారణ మాత్రముననే చెల్లనిది కారాదు.

సర్వోన్నత న్యాయస్థాన న్యాయ సేవల కమిటీ.

3-ఏ.(1) కేంద్ర ప్రాధికార సంస్థ చేసిన వినియమముల ద్వారా నిర్ధారించబడునట్టి, అధికారములను వినియోగించు నిమిత్తము మరియు అట్టి కృత్యములను నిర్వర్తించు నిమిత్తము సర్వోన్నత న్యాయస్థాన న్యాయ సేవల కమిటీ అనబడు కమిటీ నొకదానిని కేంద్ర ప్రాధికార సంస్థ ఏర్పాటు చేయవలెను.

(2) ఆ కమిటీ ఈ క్రింది వారితో కూడియుండవలెను, వారెవరనగా,--

(ఎ) సర్వోన్నత న్యాయ స్థానములో పనిచేయుచున్న న్యాయమూర్తి - ఈయన ఛైర్మనుగా ఉండవలెను; మరియు

(బి) కేంద్ర ప్రభుత్వము విహితపరచునంతమంది ఇతర సభ్యులు - వీరు కేంద్ర ప్రభుత్వము విహితపరచునట్టి అనుభవము, అర్హతలు కలిగియుండి, భారత ప్రధాన న్యాయమూర్తిచే నామనిర్దేశము చేయబడవలెను.

(3) భారత ప్రధాన న్యాయమూర్తి, కేంద్ర ప్రభుత్వముచే విహితపరచబడినట్టి అనుభవము మరియు అర్హతలు కలిగియున్న వ్యక్తిని కమిటీ కార్యదర్శిగా నియమించవలెను.

(4) కమిటీ సభ్యుల మరియు కార్యదర్శి యొక్క పదవీ కాలావధి మరియు అందుకు సంబంధించిన ఇతర సేవాషరతులు, కేంద్ర ప్రాధికార సంస్థ చేసిన వినియమముల ద్వారా నిర్ధారించబడునట్టివిగా ఉండవలెను.

(5) కమిటీ, తన కృత్యములను సమర్థవంతముగా నిర్వహించుటకుగాను కేంద్ర ప్రభుత్వము భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించి విహితపరచునంతమంది అధికారులను మరియు ఇతర ఉద్యోగులను నియమించవచ్చును.

(6) కమిటీ అధికారులు మరియు ఇతర ఉద్యోగులు, కేంద్ర ప్రభుత్వము భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించి విహితపరచునట్టి జీతభత్యములను పొందుటకు హక్కు కలిగియుందురు మరియు అట్టి ఇతర సేవా షరతులకు లోబడియుందురు.

కేంద్ర ప్రాధికారసంస్థ యొక్క కృత్యములు.

4. కేంద్ర ప్రాధికార సంస్థ ఈ క్రింది అన్ని లేక ఏవేని కృత్యములను నిర్వర్తించవలెను, అవేవనగా:-

(ఎ) ఈ చట్టపు నిబంధనల క్రింద న్యాయ సేవలను అందించుట కొరకు విధానములను మరియు సూత్రములను పొందుపరచుట;

(బి) ఈ చట్టపు నిబంధనల క్రింద న్యాయసేవలను అందించు నిమిత్తము కడు సమర్థవంతమైన మరియు మిత వ్యయ పథకములను రూపొందించుట;

(సి) తన వద్దనున్న నిధులను వినియోగించుట మరియు రాజ్య ప్రాధికార సంస్థలకు మరియు జిల్లా ప్రాధికార సంస్థలకు తగు విధముగా నిధుల కేటాయింపులను చేయుట;

(డి) వినియోగదారుల రక్షణ, పర్యావరణ సంరక్షణ లేక సమాజములోని బలహీన వర్గాలకు సంబంధించిన ఏదేని ఇతర విషయములకు సంబంధించి సాంఘిక న్యాయ వ్యాజ్యము ద్వారా అవసరమైన చర్యలు తీసికొనుట, ఇందు నిమిత్తము న్యాయకుశలతలందు సాంఘిక కార్యకర్తలకు శిక్షణనిచ్చుట;

(ఈ) సమాజములోని బలహీన వర్గాలకు వారి హక్కులను గురించి తెలియచెప్పుట అదేవిధంగా లోక్ అదాలత్ ల ద్వారా వివాదములను పరిష్కరించుటను ప్రోత్సహించుట. ఈ రెండు ప్రయోజనముల నిమిత్తము, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతములు, మురికివాడలు లేక కార్మికవాడలందు న్యాయ సహాయ శిబిరాలను నిర్వహించుట;

(ఎఫ్) చర్చల ద్వారా, మధ్యవర్తిత్వము ద్వారా మరియు రాజీ కుదుర్చుట ద్వారా వివాదములను పరిష్కరించుకొనుటను ప్రోత్సహించుట;

(జి) పేద ప్రజలకు న్యాయ సేవల అవసరమును ప్రత్యేకంగా గుర్తించి అట్టి సేవా రంగంలో పరిశోధనను చేపట్టి, వృద్ధిచేయుట;

(హెచ్) సంవిధానము యొక్క భాగము-IV-ఏ క్రింద పౌరుల ప్రాథమిక కర్తవ్యముల కొరకు బాధ్యత వహించునట్లు చూచు నిమిత్తము అవసరమైన అన్ని పనులను చేయుట;

(ఐ) నిర్ణీత కాలావధులలో న్యాయసహాయ కార్యక్రమాల అమలు ప్రగతిని నిర్ధారించి అంచనా వేయుట మరియు ఈ చట్టము క్రింద సమకూర్చిన నిధులతో పూర్తిగా లేక పాక్షికముగా అమలుజరుపు కార్యక్రమాలను, పథకములను స్వతంత్రంగా రూపొందించుటకు ఏర్పాటు చేయుట;

(జె) ఈ చట్టపు నిబంధనల క్రింద న్యాయ సేవల పథకములను అమలుపరచుట కొరకు తన వద్ద ఉంచిన మొత్తముల నుండి వివిధ స్వచ్ఛంద సాంఘిక సేవా సంస్థలకు, రాజ్య మరియు జిల్లా ప్రాధికార సంస్థలకు నిర్దిష్ట పథకముల కొరకు గ్రాంటు-ఇన్-ఎయిడులను ఏర్పాటు చేయుట;

(కె) భారత బార్ కౌన్సిలుతో సంప్రదించి, క్లినికలు న్యాయ విద్య కొరకు కార్యక్రమములను అభివృద్ధిచేయుట మరియు మార్గదర్శకత్వమును మెరుగుపరచుట మరియు విశ్వవిద్యాలయములు, న్యాయ కళాశాలలు మరియు ఇతర సంస్థలలో న్యాయ సేవల క్లినిక్కులను స్థాపించి వాటి పనితీరును పర్యవేక్షించుట;

(ఎల్) ప్రజలలో న్యాయ పరిజ్ఞానమును వ్యాప్తినొందించుటకు మరియు చైతన్యము కలిగించుటకు సముచితమైన చర్యలు తీసికొనుట, ముఖ్యంగా సమాజములోని బలహీన వర్గాల వారికి పరిపాలనాత్మకమైన కార్యక్రమములు మరియు చర్యల గురించి తెలియ జెప్పుటతోపాటు సాంఘిక సంక్షేమ శాసనముల ద్వారాను ఇతర శాసనముల ద్వారాను సమకూరిన హక్కులు, ప్రయోజనములు మరియు విశేషాధికారముల గురించి, తెలియజేయుట;

(ఎమ్) అట్టడుగు స్థాయిలో ముఖ్యంగా, అనుసూచిత కులములు, అనుసూచిత జనజాతులు, మహిళలు మరియు గ్రామీణ మరియు పట్టణ కార్మికులకు సంబంధించి పనిచేయుచున్న స్వచ్ఛంద సాంఘిక సంక్షేమ సంస్థల మద్దతును గుర్తించుటకు ప్రత్యేకమైన కృషి చేయుట;

(ఎన్) రాజ్య ప్రాధికార సంస్థల, జిల్లా ప్రాధికార సంస్థల, సర్వోన్నత న్యాయస్థాన న్యాయ సేవల కమిటీ, ఉన్నత న్యాయస్థాన న్యాయసేవల కమిటీలు, తాలూకా న్యాయ సేవల కమిటీలు మరియు స్వచ్ఛంద సాంఘిక సేవా సంస్థలు మరియు ఇతర న్యాయ సేవల వ్యవస్థల యొక్క పనితీరును సమన్వయపరచి, ప్రగతిని నిర్ధారించుట మరియు న్యాయ సేవల కార్యక్రమాలను సక్రమముగా అమలుపరచుట కొరకు సాధారణ ఆదేశములను ఇచ్చుట.

కేంద్ర ప్రాధికార సంస్థ ఇతర ఏజెన్సీలతో సమన్వయ పూర్వకముగా పనిచేయుట.

5. కేంద్ర ప్రాధికార సంస్థ, ఈ చట్టము క్రింద తన కృత్యములను నిర్వహించుటలో సముచితమైనచోట పేదలకు న్యాయ సేవలందించు పనిలో నిమగ్నమైయున్న ఇతర ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర ఏజెన్సీలతోను, విశ్వవిద్యాలయములతోను మరియు ఇతరులతోను సమన్వయపూర్వకముగ పనిచేయవలెను.

## అధ్యాయము -III
## రాజ్య న్యాయ సేవల ప్రాధికార సంస్థ

రాజ్య న్యాయ సేవల ప్రాధికార సంస్థ ఏర్పాటు.

6.(1) ప్రతి రాజ్య ప్రభుత్వము, ఈ చట్టము క్రింద రాజ్య ప్రాధికార సంస్థకు ఒసగ బడిన లేక అప్పగించబడిన అధికారములను వినియోగించుటకు మరియు కృత్యములను నిర్వర్తించుటకుగాను ఆ రాజ్యము కొరకు న్యాయసేవల ప్రాధికార సంస్థ అనబడు ఒక నికాయమును ఏర్పాటు చేయవలెను.

(2) రాజ్యప్రాధికార సంస్థ, ఈ క్రింది వారితో కూడియుండవలెను, వారెవరనగా,-

(ఎ) ఉన్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తి - ఈయన పేట్రన్-ఇన్-ఛీఫ్ గా ఉండును.

(బి) గవర్నరు ఉన్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించి నామ నిర్దేశముచేయు పదవిలోనున్న లేక పదవీ విరమణ చేసిన ఉన్నత న్యాయస్థాన న్యాయమూర్తి - ఈయన కార్యనిర్వాహక ఛైర్మనుగా ఉందురు; మరియు

(సి) రాజ్య ప్రభుత్వము విహితపరచునంతమంది ఇతర సభ్యులు - వీరు ఆ ప్రభుత్వము విహితపరచునట్టి అనుభవము మరియు అర్హతలు కలిగివుండ వలెను. వీరిని రాజ్య ప్రభుత్వము ఉన్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించి నామనిర్దేశము చేయవలెను.

(3) రాజ్య ప్రభుత్వము, ఉన్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించి రాజ్య ఉన్నత న్యాయిక సేవలకు చెందిన జిల్లా న్యాయమూర్తి హోదాకంటే తక్కువ కాని హోదాగల వ్యక్తిని రాజ్య ప్రాధికార సంస్థ యొక్క సభ్యకార్యదర్శిగా నియమించవలెను, అతడు రాజ్య ప్రాధికార సంస్థ యొక్క కార్యనిర్వాహక ఛైర్మను క్రింద, ప్రభుత్వము విహితపరచునట్టి లేక ఆ ప్రాధికార సంస్థ యొక్క కార్యనిర్వాహక ఛైర్మను తనకు అప్పగించునట్టి అధికారములను వినియోగించవలెను మరియు అట్టి కృత్యములను నిర్వర్తించవలెను:

అయితే, రాజ్య ప్రాధికార సంస్థను ఏర్పాటు చేయుటకు అవ్యవహిత పూర్వము రాజ్య న్యాయ సహాయ మరియు సలహా బోర్డు యొక్క కార్యదర్శిగా పనిచేయుచున్న వ్యక్తిని, ఈ ఉప-పరిచ్ఛేదము క్రింద అతడు అట్లు నియమించబడుటకు అర్హతలేని వాడైనను ఐదు సంవత్సరములకు మించని కాలావధికి ఆ ప్రాధికార సంస్థ యొక్క సభ్య-కార్యదర్శిగా నియమించవచ్చును.

(4) రాజ్య ప్రాధికార సంస్థ యొక్క సభ్యుల మరియు సభ్య-కార్యదర్శి యొక్క పదవీ కాలావధి, మరియు అందుకు సంబంధించిన ఇతర షరతులు, రాజ్య ప్రభుత్వము ఉన్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించి విహితపరచినట్టివిగా ఉండవలెను.

(5) రాజ్య ప్రాధికార సంస్థ, ఈ చట్టము క్రింద తమ కృత్యములను సమర్థవంతముగానిర్వహించుటకుగాను రాజ్యప్రభుత్వము ఉన్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించి విహితపరచునంతమంది అధికారులను, ఇతర ఉద్యోగులను నియమించవచ్చును.

(6) రాజ్య ప్రాధికార సంస్థ యొక్క అధికారులు మరియు ఇతర ఉద్యోగులు, రాజ్య ప్రభుత్వము, ఉన్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించి విహితపరచునట్టి జీత, భత్యములను పొందుటకు హక్కు కలిగియుందురు మరియు అట్టి ఇతర సేవా షరతులకు లోబడియుందురు.

(7) రాజ్య ప్రాధికార సంస్థ యొక్క సభ్య-కార్యదర్శికి, అధికారులు మరియు ఇతర ఉద్యోగులకు చెల్లించవలసిన జీతములు, భత్యములు మరియు పింఛనులతో సహా రాజ్య ప్రాధికార సంస్థ యొక్క పరిపాలనా వ్యయములన్నింటిని రాజ్య సంచిత నిధి నుండి భరించవలెను.

(8) రాజ్య ప్రాధికార సంస్థ యొక్క అన్ని ఉత్తరువులను, నిర్ణయములను రాజ్య ప్రాధికార సంస్థ యొక్క సభ్య-కార్యదర్శి లేక కార్యనిర్వాహక ఛైర్మనుచే తగురీతిగా ప్రాధికార మొసగబడిన ఎవరేని ఇతర అధికారి అధిప్రమాణీకరించవలెను.

(9) రాజ్య ప్రాధికార సంస్థ యొక్క ఏ చర్యగాని లేక ఏ ప్రొసీడింగుగాని, రాజ్య ప్రాధికార సంస్థలో ఏదేని ఖాళీ ఉన్నపుడు, లేక దాని ఏర్పాటులో ఏదేని లోపమున్నదను కారణమాత్రముననే చెల్లినిది కారాదు.

రాజ్య ప్రాధికార సంస్థ యొక్క కృత్యములు.

7.(1) కేంద్ర ప్రాధికార సంస్థ యొక్క విధానమును మరియు ఆదేశములను అమలు జరుపుట రాజ్య ప్రాధికార సంస్థ కర్తవ్యమై వుండును.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో పేర్కొనబడిన కృత్యముల వ్యాపకతకు భంగము వాటిల్లకుండా రాజ్య ప్రాధికార సంస్థ ఈ క్రింది అన్నీ లేక ఏవేని కృత్యములను నిర్వర్తించ వలెను, అవేవనగా:-

(ఎ) ఈ చట్టము క్రింద నిబంధించబడిన ప్రమాణములను సంతృప్తిపరచు వ్యక్తులకు న్యాయ సేవలను అందజేయుట;

(బి) ఉన్నత న్యాయస్థాన కేసుల కొరకైన లోక్ అదాలత్ లతో సహా లోక్ అదాలత్ లను నిర్వహించుట;

(సి) నివారక మరియు కీలకమైన న్యాయ సహాయక కార్యక్రమాలను చేపట్టుట; మరియు

(డి) రాజ్య ప్రాధికార సంస్థ, కేంద్ర ప్రాధికార సంస్థతో సంప్రదించి వినియమముల ద్వారా నియతము చేయునట్టి ఇతర కృత్యములను నిర్వర్తించుట.

రాజ్య ప్రాధికార సంస్థ ఇతర ఏజెన్సీలు, మొదలగు వాటితో సమన్వయ పూర్వకముగా మరియు కేంద్ర ప్రాధికార సంస్థ ఇచ్చిన ఆదేశములకు లోబడి పనిచేయుట.

8. రాజ్య ప్రాధికార సంస్థ తన కృత్యములను నిర్వహించుటలో పేద ప్రజలకు న్యాయ సేవలనందించుటలో కృషిచేస్తున్న ఇతర ప్రభుత్వ ఏజెన్సీలు, ప్రభుత్వేతర స్వచ్ఛంద సాంఘిక సేవా సంస్థలు, విశ్వవిద్యాలయాలు మరియు ఇతర నికాయములతో సమన్వయ పూర్వకముగాను మరియు కేంద్ర ప్రాధికార సంస్థ వ్రాతమూలకముగా ఇచ్చు ఆదేశములకు అనుగుణముగాను సముచిత రీతిలో పనిచేయవలెను.

ఉన్నత న్యాయస్థాన న్యాయ సేవల కమిటీ.

8-ఏ.(1) రాజ్య ప్రాధికార సంస్థ చేసిన వినియమముల ద్వారా, నిర్ధారించబడునట్టి అధికారములను వినియోగించు నిమిత్తము మరియు అట్టి కృత్యములను నిర్వర్తించు నిమిత్తము ప్రతి ఉన్నత న్యాయస్థానము కొరకు ఉన్నత న్యయస్థాన న్యాయ సేవల కమిటీ అనబడు కమిటీ నొకదానిని రాజ్య ప్రాధికార సంస్థ ఏర్పాటు చేయవలెను.

(2) ఆ కమిటీ ఈ క్రింది వారితో కూడియుండవలెను, వారెవరనగా--

(ఎ) ఉన్నత న్యాయస్థానములో పనిచేయుచున్న న్యాయమూర్తి - ఈయన కమిటీ ఛైర్మనుగా ఉందురు; మరియు

(బి) రాజ్య ప్రాధికార సంస్థ వినియమముల ద్వారా నిర్ధారించునంత మంది ఇతర సభ్యులు, వీరు అట్లు నిర్ధారించబడిన అనుభవము మరియు అర్హతలు కలిగిన వారై ఉండవలెను. వీరిని ఉన్నత న్యాయస్థానము యొక్క ప్రధాన న్యాయ మూర్తి నామనిర్దేశము చేయవలెను.

(3) ఉన్నత న్యాయస్థానము యొక్క ప్రధాన న్యాయమూర్తి రాజ్య ప్రభుత్వము విహితపరచునట్టి అనుభవము మరియు అర్హతలు కలిగిన వ్యక్తిని కమిటీ కార్యదర్శిగా నియమించవలెను.

(4) కమిటీ సభ్యుల మరియు కార్యదర్శి యొక్క పదవీ కాలావధి మరియు అందుకు సంబంధించిన ఇతర షరతులు రాజ్య ప్రాధికార సంస్థ చేసిన వినియమముల ద్వారా నిర్ధారించబడునట్టివిగా ఉండవలెను.

(5) కమిటీ, తన కృత్యములను సమర్ధవంతముగా నిర్వహించుటకుగాను రాజ్య ప్రభుత్వము ఉన్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించి విహితపరచునంత మంది అధికారులను, ఇతర ఉద్యోగులను నియమించవచ్చును.

(6) కమిటీ అధికారులు, ఇతర ఉద్యోగులు, రాజ్య ప్రభుత్వము ఉన్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించి విహితపరచునట్టి జీతభత్యములను పొందుటకు హక్కు కలిగియుందురు. మరియు అట్టి ఇతర సేవా షరతులకు లోబడి యుందురు.

జిల్లా న్యాయసేవల ప్రాధికార సంస్థ.

9. (1) రాజ్య ప్రభుత్వము, ఉన్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించి రాజ్యములోని ప్రతి జిల్లా కొరకు జిల్లా న్యాయసేవల ప్రాధికార సంస్థ అనబడు ఒక నికాయమును ఏర్పాటు చేయవలెను. అది ఈ చట్టము క్రింద జిల్లా ప్రాధికార సంస్థకు నొసగబడిన లేదా అప్పగించబడిన అధికారములను వినియోగించవలెను మరియు కృత్యములను నిర్వర్తించవలెను.

(2) జిల్లా ప్రాధికార సంస్థ ఈ క్రింది వారితో కూడియుండవలెను:

(ఎ) జిల్లా న్యాయమూర్తి - ఈయన సంస్థ ఛైర్మనుగా ఉందురు; మరియు

(బి) రాజ్య ప్రభుత్వము విహితపరచునంతమంది ఇతర సభ్యులు, వీరు ఆ ప్రభుత్వము విహితపరచునట్టి అనుభవము మరియు అర్హతలు కలిగి యుండవలెను. వీరిని రాజ్య ప్రభుత్వము, ఉన్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించి నామనిర్దేశము చేయవలెను.

(3) రాజ్య ప్రభుత్వము, జిల్లా ప్రాధికార సంస్థ ఛైర్మనుతో సంప్రదించి, జిల్లా న్యాయిక సర్వీసుకు చెందియుండి, అధీనస్థ న్యాయమూర్తిని లేదా సివిల్ న్యాయమూర్తి హోదాకు తక్కువకాని హోదా కలిగియుండి జిల్లా జుడిషియరీ స్థానంలో నియోగింపబడిన వ్యక్తిని జిల్లా ప్రాధికార సంస్థ కార్యదర్శిగా నియమించవలెను. ఈయన ఆ కమిటీ ఛైర్మను క్రింద అట్టి ఛైర్మనుచే తన కొసగబడినట్టి అధికారములను వినియోగించవలెను. మరియు అట్టి కర్తవ్యములను నిర్వర్తించవలెను.

(4) జిల్లా ప్రాధికార సంస్థ సభ్యుల మరియు కార్యదర్శి పదవీ కాలావధి మరియు అందుకు సంబంధించిన ఇతర షరతులు రాజ్య ప్రాధికార సంస్థ ఉన్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించి చేసిన వినియమముల ద్వారా నిర్ధారించబడునట్టివిగా ఉండవలెను.

(5) జిల్లా ప్రాధికార సంస్థ తమ కృత్యములను సమర్థవంతముగా నిర్వహించు టకుగాను ఉన్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించి, రాజ్యప్రభుత్వము విహితపరచునంతమంది అధికారులను మరియు ఇతర ఉద్యోగులను నియమించవచ్చును.

(6) జిల్లా ప్రాధికార సంస్థ యొక్క అధికారులు మరియు ఇతర ఉద్యోగులు, రాజ్య ప్రభుత్వము, ఉన్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించి విహిత పరచునట్టి జీతభత్యములను పొందుటకు హక్కు కలిగివుందురు మరియు అట్టి ఇతర సేవా షరతులకు లోబడియుందురు.

(7) జిల్లా ప్రాధికార సంస్థ కార్యదర్శి, అధికారులు, మరియు ఇతర ఉద్యోగులకు, చెల్లించవలసివున్న జీతభత్యములు మరియు పింఛనులతో సహా ప్రతి జిల్లా ప్రాధికార సంస్థ యొక్క పరిపాలనా వ్యయములన్నింటిని రాజ్య సంచిత నిధి నుండి భరించవలెను.

(8) జిల్లా ప్రాధికార సంస్థ యొక్క అన్ని ఉత్తరువులను, నిర్ణయములను జిల్లా ప్రాధికార సంస్థ యొక్క కార్యదర్శి లేక ఆ సంస్థ ఛైర్మనుచే తగురీతిగా ప్రాధికారమొసగ బడిన ఎవరేని ఇతర అధికారి అధిప్రమాణీకరించవలెను.

(9) జిల్లా ప్రాధికార సంస్థ యొక్క ఏ చర్యగాని లేదా ప్రొసీడింగుగాని, జిల్లా ప్రాధికార సంస్థలో ఏదేని ఖాళీ ఉన్నదను లేదా దాని ఏర్పాటులో ఏదేని లోపమున్నదను కారణమాత్రముననే చెల్లనిది కారాదు.

జిల్లా ప్రాధికార సంస్థ కృత్యములు.

10.(1) రాజ్య ప్రాధికార సంస్థ జిల్లాలోని తన కృత్యములలో ఆయా సమయము-లందు జిల్లా ప్రాధికార సంస్థకు ప్రత్యాయోజనము చేయునట్టి కృత్యములను జిల్లాలో నిర్వర్తించుట ప్రతి జిల్లా ప్రాధికార సంస్థ కర్తవ్యమైయుండును.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో పేర్కొనబడిన కృత్యముల వ్యాపకతకు భంగము వాటిల్లకుండా, జిల్లా ప్రాధికార సంస్థ, ఈ క్రింది అన్ని లేక ఏవేని కృత్యములను నెరవేర్చ వలెను, అవేవనగా:-

(ఎ) తాలూకా న్యాయసేవల కమిటీల కార్యకలాపాలను మరియు జిల్లాలోని ఇతర న్యాయపరమైన సేవలను సమన్వయపరచుట;

(బి) జిల్లా లోపల లోక్ అదాలత్‌లను ఏర్పాటు చేయుట; మరియు

(సి) రాజ్య ప్రాధికార సంస్థ వినియమముల ద్వారా నియతము చేయునట్టి ఇతర కృత్యములను నిర్వర్తించుట.

జిల్లా ప్రాధికార సంస్థ ఇతర ఏజెన్సీలతో సమన్వయపూర్వకముగాను మరియు కేంద్ర ప్రాధికారసంస్థ మొదలగునవి ఇచ్చిన ఆదేశములకు లోబడి పనిచేయుట.

11. ఈ చట్టము క్రింద తన కృత్యములను నిర్వహించుటలో జిల్లా ప్రాధికార సంస్థ సముచితమైనచోట పేద ప్రజలకు న్యాయ సహాయమును అందించుటలో కృషి చేస్తున్న ఇతర ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, విశ్వ విద్యాలయాలు మరియు ఇతరులతో సమన్వయ పూర్వకముగాను మరియు కేంద్ర ప్రాధికార సంస్థ లేదా రాజ్య ప్రాధికార సంస్థ వ్రాతమూలకముగా ఇచ్చు మార్గదర్శకత్వమునకు అనుగుణముగా సముచిత రీతిలో పనిచేయవలెను.

తాలూకా న్యాయ సేవల కమిటీ.

11ఏ. (1) రాజ్య ప్రాధికార సంస్థ ప్రతి తాలూకాకు లేదా మండలమునకు లేదా తాలూకాల లేదా మండలాల సముదాయమునకు తాలూకా న్యాయసేవల కమిటీ అను కమిటీనొకదానిని ఏర్పాటు చేయవచ్చును.

(2) ఈ కమిటీ ఈ క్రింది వారితో కూడియుండవలెను, వారెవరనగా,-

(ఎ) కమిటీ అధికారిత లోపల పనిచేయుచున్న అత్యంత సీనియరు న్యాయిక అధికారి - ఈయన పదవిరీత్యా ఛైర్మనుగా ఉందురు; మరియు

(బి) రాజ్య ప్రభుత్వము విహితపరచునంతమంది మరియు అట్టి అనుభవము, అర్హతలు కలిగియున్న ఇతర సభ్యులు - వీరిని రాజ్య ప్రభుత్వము ఉన్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించి నామనిర్దేశము చేయవలెను.

(3) కమిటీ, తన కృత్యములను సమర్థవంతముగా నిర్వహించుటకుగాను, రాజ్య ప్రభుత్వము ఉన్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించి విహితపరచునంత మంది అధికారులను మరియు ఇతర ఉద్యోగులను నియమించవచ్చును.

(4) కమిటీ అధికారులు, ఇతర ఉద్యోగులు, రాజ్య ప్రభుత్వము ఉన్నత న్యాయ స్థాన ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించి విహితపరచునట్టి జీత భత్యములను పొందుటకు హక్కు కలిగియుందురు మరియు అట్టి ఇతర సేవా షరతులకు లోబడియుందురు.

(5) ఈ కమిటీ యొక్క పరిపాలనా వ్యయములను జిల్లా ప్రాధికార సంస్థచే ఏర్పాటు చేయబడిన జిల్లా న్యాయ సహాయనిధి నుండి భరించవలెను.

తాలూకా న్యాయ సేవల కమిటీ కృత్యములు.

11బి. తాలుకా న్యాయ సేవల కమిటీ ఈ క్రింది అన్ని లేక ఏవేని కృత్యములను నెరవేర్చవలెను, అవేవనగా:-

(ఎ) తాలూకాలో న్యాయ సేవల కార్యకలాపాలను సమన్వయపరచుట;

(బి) తాలూకా లోపల లోక్ అదాలత్ లను నిర్వహించుట; మరియు

(సి) జిల్లా ప్రాధికార సంస్థ తనకు అప్పగించునట్టి ఇతర కృత్యములను నిర్వ ర్తించుట.

## అధ్యాయము - IV

## న్యాయ సేవలను పొందుటకు హక్కు

న్యాయ సేవలను అందించుటకు నిర్ణయించిన ప్రమాణములు.

12. ఒక కేసును ఫైలు చేయవలసియున్న లేదా - సమర్థించుకొనవలసియున్న ప్రతి వ్యక్తి,-

(ఎ) అనుసూచిత కులమునకు లేక అనుసూచిత జనజాతికి చెందిన వ్యక్తి అయినచో;

(బి) సంవిధానములోని 23వ అనుచ్ఛేదములో పేర్కొనబడిన మనుష్యుల క్రయ విక్రయములకు లేదా వెట్టికి గురియైన వ్యక్తి అయినచో;

(సి) మహిళ లేదా బిడ్డ అయినచో;

(డి) అశక్తత కలిగియున్న వ్యక్తుల (సమాన అవకాశములు, హక్కుల రక్షణ మరియు సంపూర్ణముగా పాల్గొను) చట్టము, 1995 యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండము (i)లో నిర్వచింపబడినట్లు అశక్తత కలిగియున్న వ్యక్తి;

(ఈ) సామూహిక విపత్తు, వర్గపరమైన హింస, కుల దౌర్జన్యము, వరదలు, అనావృష్టి, భూకంపాలు లేదా పారిశ్రామిక విపత్తువంటి అనుకోని విపత్కర పరిస్థితులకు గురియైన వ్యక్తి అయినచో; లేదా

1956లోని 104వ చట్టము. 1986లోని 53వ చట్టము. 1987లోని 14వ చట్టము.

(జి) అనైతిక వ్యాపార (నివారణ) చట్టము, 1956లోని 2వ పరిచ్ఛేదపు ఖండము (జి) యొక్క అర్థములోపల రక్షణ గృహమునందు లేదా బాల నేరస్తుల న్యాయచట్టము, 1986లోని 2వ పరిచ్ఛేదపు ఖండము (జె)లోని అర్థము లోపల బాల నేరస్థుల సదనము నందు లేదా మానసిక ఆరోగ్య చట్టము, 1987లోని 2వ పరిచ్ఛేదము ఖండము (జి) యొక్క అర్థము లోపల మానసిక వైద్య ఆసుపత్రి లేదా మానసిక వైద్య నర్సింగు హోములో అభిరక్షనందున్న వ్యక్తితోసహా అభిరక్షయందున్న వ్యక్తి అయినచో; లేదా

(హెచ్) కేసు సర్వోన్నత న్యాయస్థానములో కాకుండా ఏదేని ఇతర న్యాయ స్థానము సమక్షమునందున్నచో ఏడాదికి 9000/- రూపాయల కంటే తక్కువ లేదా రాజ్య ప్రభుత్వము విహితపరచునట్టి ఇతర ఉన్నతాదాయము పొందుతున్న వ్యక్తి మరియు కేసు సర్వోన్నత న్యాయస్థానము సమక్షమునందున్నచో 12,000/- రూపాయల కంటే తక్కువ లేదా కేంద్ర ప్రభుత్వము విహితపరచునట్టి ఇతర ఉన్నతాదాయము పొందుతున్న వ్యక్తి అయినచో; లేదా

అతడు-ఈ చట్టము క్రింద న్యాయ సేవలను పొందుటకు హక్కు కలిగియుండును.

న్యాయ సేవలను పొందుటకు హక్కు.

13.(1) 12వ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచబడిన అన్ని లేక ఏవేని ప్రమాణములను కలిగియున్న వ్యక్తులు న్యాయ సేవలను పొందుటకు హక్కు కలిగి ఉందురు. అయితే, అభియోగము నెరుపుటకు లేదా సమర్థించుకొనుటకు అట్టి వ్యక్తికి ప్రథమ దృష్ట్యా కేసు ఉన్నదని సంబంధిత ప్రాధికార సంస్థ సంతృప్తి చెందవలెను.

(2) న్యాయ సేవలను పొందుటకు ఒక వ్యక్తి తన ఆదాయమును గూర్చి సమర్పించిన అఫిడవిట్టును విశ్వసించకపోవుటకు సంబంధిత ప్రాధికార సంస్థకు తగు కారణము ఉన్ననే తప్ప, ఈ చట్టము క్రింద న్యాయ సేవలను పొందు హక్కుకు అతనిని అర్హుని చేయుటకై అట్టి అఫిడవిట్టు సరిపోవునదిగ పరిగణించబడవచ్చును.

## అధ్యాయము - V

## ఆర్థిక విషయములు, అక్కౌంట్లు, ఆడిటు

కేంద్ర ప్రభుత్వ-ముచే గ్రాంట్లు.

14. కేంద్ర ప్రభుత్వము, ఈ విషయములో శాసనము ద్వారా పార్లమెంటుచే తగు ద్రవ్య వినియోజనము చేయబడిన మీదట, ఈ చట్టము నిమిత్తము వినియోగించుటకై తాను సబబని తలచునట్టి మొత్తములను గ్రాంట్ల రూపంలో కేంద్ర ప్రాధికార సంస్థకు చెల్లించవలెను.

జాతీయ న్యాయ సహాయ నిధి.

15.(1) కేంద్ర ప్రాధికార సంస్థ, 'జాతీయ న్యాయ సహాయ నిధి' అనబడు నిధిని ఏర్పాటు చేసి, దానికి ఈ క్రింది మొత్తములను జమ చేయవలెను-

(ఎ) 14వ పరిచ్ఛేదము క్రింద కేంద్ర ప్రభుత్వము గ్రాంట్ల రూపములో ఇచ్చిన డబ్బు మొత్తములు అన్నియు;

(బి) ఈ చట్టము నిమిత్తము ఎవరేని ఇతర వ్యక్తి కేంద్ర ప్రాధికార సంస్థకు ఇచ్చిన ఏవేని గ్రాంట్లు లేక విరాళములు;

(సి) ఏదైన న్యాయస్థాన ఉత్తరువుల క్రింద గాని లేదా ఏదేని ఇతర వనరుల నుండి గాని కేంద్ర ప్రాధికార సంస్థ స్వీకరించు ఏదేని మొత్తము.

(2) జాతీయ న్యాయ సహాయ నిధిని ఈ క్రింది వాటి కొరకు వినియోగించవలెను:-

(ఎ) రాజ్య ప్రాధికార సంస్థలకు చేసిన గ్రాంట్లతోసహా ఈ చట్టము క్రింద సమకూర్చ బడిన న్యాయ సేవలకగు ఖర్చు;

(బి) సర్వోన్నత న్యాయస్థాన న్యాయ సేవల కమిటీ అందించిన న్యాయ సేవలకగు ఖర్చు;

(సి) కేంద్ర ప్రాధికార సంస్థ భరించవలసివున్న ఏవేని ఇతర వ్యయములు.

రాజ్య న్యాయ సహాయ నిధి.

16.(1) రాజ్య ప్రాధికార సంస్థ, రాజ్య న్యాయ సహాయ నిధి అనబడు నిధిని ఏర్పాటు చేసి, దానికి ఈ క్రింది మొత్తమును జమ చేయవలెను-

(ఎ) ఈ చట్టపు ప్రయోజనముల నిమిత్తము దానికి చెల్లించబడిన డబ్బు మొత్తములు అన్నియు లేదా కేంద్ర ప్రాధికార సంస్థ ఇచ్చిన ఏవేని గ్రాంట్లు;

(బి) ఈ చట్టపు ప్రయోజనముల నిమిత్తము రాజ్య ప్రభుత్వముగాని లేదా ఎవరేని వ్యక్తి గాని రాజ్య ప్రాధికార సంస్థకు ఇచ్చిన ఏవేని గ్రాంట్లు లేదా విరాళములు;

(సి) ఏదేని న్యాయస్థానపు ఉత్తరువుల క్రింద లేదా ఏదేని ఇతర వనరుల నుండి రాజ్య ప్రాధికార సంస్థ స్వీకరించిన ఏదేని ఇతర మొత్తము.

(2) రాజ్య న్యాయ సహాయ నిధిని ఈ క్రింది వాటి కొరకు వినియోగించవలెను-

(ఎ) 7వ పరిచ్ఛేదములో పేర్కొనబడిన కృత్యములకగు ఖర్చు;

(బి) ఉన్నత న్యాయస్థాన న్యాయసేవల కమిటీలు సమకూర్చిన న్యాయ సేవలకగు ఖర్చు;

(సి) రాజ్య ప్రాధికార సంస్థ భరించవలసివున్న ఏవేని ఇతర వ్యయములు.

జిల్లా న్యాయ సహాయ నిధి.

17.(1) ప్రతి జిల్లా ప్రాధికార సంస్థ జిల్లా న్యాయ సహాయ నిధి అనబడు నిధిని ఏర్పాటు చేసి, దానికి ఈ క్రింది మొత్తములను జమ చేయవలెను:-

(ఎ) రాజ్య ప్రాధికార సంస్థ, జిల్లా ప్రాధికార సంస్థకు ఈ చట్టపు ప్రయోజనముల నిమిత్తము చెల్లించిన డబ్బు మొత్తములు అన్నియు లేదా ఇచ్చిన ఏవేని గ్రాంట్లు;

(బి) ఈ చట్టపు ప్రయోజనముల నిమిత్తము రాజ్య ప్రాధికార సంస్థ యొక్క పూర్వామోదముతో ఎవరేని వ్యక్తి జిల్లా ప్రాధికార సంస్థకు ఇచ్చిన ఏవేని గ్రాంట్లు లేదా విరాళములు;

(సి) ఏదేని న్యాయస్థాన ఉత్తర్వుల క్రింద లేదా ఏదేని ఇతర వనరుల నుండి జిల్లా ప్రాధికార సంస్థ స్వీకరించిన ఏదేని ఇతర మొత్తము.

(2) జిల్లా న్యాయ సహాయ నిధిని ఈ క్రింది వాటి కొరకు వినియోగించవలెను-

(ఎ) 10 మరియు 11బీ పరిచ్ఛేదములలో పేర్కొనబడిన కృత్యములకగు ఖర్చు;

(బి) జిల్లా ప్రాధికార సంస్థ భరించవలసివున్న ఏవేని ఇతర వ్యయములు.

అక్కౌంట్లు మరియు ఆడిటు.

18.(1) (ఇందు ఇటు పిమ్మట ఈ పరిచ్ఛేదములో ప్రాధికారసంస్థ అని పేర్కొనబడు) కేంద్ర ప్రాధికార సంస్థ, రాజ్య ప్రాధికార సంస్థ లేక సందర్భానుసారము, జిల్లా ప్రాధికార సంస్థ సరియైన అక్కౌంట్లను మరియు ఇతర సంబంధిత రికార్డులను నిర్వహించవలెను మరియు ఆదాయ, వ్యయముల అక్కౌంటుతో సహా అక్కౌంట్ల వార్షిక వివరణను మరియు బ్యాలన్సు షీటును భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలుతో సంప్రదించి, కేంద్ర ప్రభుత్వము విహితపరచునట్టి ప్రరూపములోను మరియు అట్టి రీతిలోను తయారుచేయ వలెను.

(2) ప్రాధికార సంస్థల అక్కౌంట్లు భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలు నిర్దిష్టపరచునట్టి అంతరావధులలో అతనిచే ఆడిటు చేయబడవలెను మరియు అట్టి ఆడిటు విషయములో చేసిన వ్యయమును సంబంధిత ప్రాధికార సంస్థ భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలుకు చెల్లించవలెను.

(3) ఈ చట్టము క్రింద ప్రాధికార సంస్థ యొక్క అక్కౌంట్లను ఆడిటు చేయుటకు సంబంధించి భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరులు మరియు అతడు నియమించిన ఎవరేని ఇతర వ్యక్తి ప్రభుత్వ అక్కౌంట్లను ఆడిటు చేయుటకు సంబంధించి భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలు కలగియుండు హక్కులు విశేషాధికారములు మరియు ప్రాధికారములనే కలిగియుండును మరియు ప్రత్యేకించి, ఈ చట్టము క్రింద ప్రాధికార సంస్థల యొక్క ఏవేని కార్యాలయములను వాటి పుస్తకములను, అక్కౌంట్లను, సంబంధిత వోచర్లు మరియు ఇతర దస్తావేజులను మరియు కాగితములను దాఖలు చేయుమని అభ్యర్థించుటకు మరియు తనిఖీ చేయుటకు హక్కు కలిగివుండును.

(4) భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలు లేక ఈ విషయములో అతనిచే నియమించబడిన ఎవరేని ఇతర వ్యక్తి ధ్రువీకరించిన ప్రాధికార సంస్థల అక్కౌంట్లను అందుపై ఆడిటు నివేదికతోపాటు వార్షికముగా కేంద్ర ప్రభుత్వమునకు లేక సందర్భానుసారము రాజ్య ప్రభుత్వమునకు ప్రాధికార సంస్థలు పంపించవలెను.

(5) ఉపపరిచ్ఛేదము (4) క్రింద అందిన అక్కౌంట్లను మరియు ఆడిటు నివేదికను, అవి అందిన తరువాత వీలైనంత త్వరలో, పార్లమెంటు యొక్క ప్రతి సదనము సమక్షమున ఉంచుటకు కేంద్ర ప్రభుత్వము ఏర్పాటు చేయవలెను.

(6) ఉపపరిచ్ఛేదము (4) క్రింద అందిన అక్కౌంట్లను మరియు ఆడిటు నివేదికను, అవి అందిన తరువాత వీలైనంత త్వరలో రాజ్య శాసనసభ సమక్షమున ఉంచుటకు రాజ్య ప్రభుత్వము ఏర్పాటు చేయవలెను.

## అధ్యాయము - VI

## లోక్ అదాలత్‌లు

లోక్ అదాలత్‌ల ఏర్పాటు.

19.(1) ప్రతి రాజ్య ప్రాధికార సంస్థ లేక జిల్లా ప్రాధికార సంస్థ లేక సర్వోన్నత న్యాయస్థానపు న్యాయ సేవల కమిటీ లేక ప్రతి ఉన్నత న్యాయస్థానపు న్యాయ సేవల కమిటీ, లేక సందర్భానుసారము, తాలూకా న్యాయసేవల కమిటీ తాను సబబని తలచునట్టి అంతరావధులలోను మరియు అట్టి స్థలములలోను మరియు అట్టి అధికారితను వినియోగించుటకు మరియు అట్టి ప్రాంతముల కొరకు లోక్ అదాలత్ లను ఏర్పాటు చేయవలెను.

(2) ఒక ప్రాంతము కొరకు ఏర్పటు చేయబడిన ప్రతి లోక్ అదాలత్-

అట్టి లోక్ అదాలత్‌ను ఏర్పాటు చేయుచున్న రాజ్య ప్రాధికార సంస్థ లేక జిల్లా ప్రాధికార సంస్థ లేక సర్వోన్నత న్యాయస్థానపు న్యాయ సేవల కమిటీ లేక ఉన్నత న్యాయస్థానపు న్యాయసేవల కమిటీ లేక, సందర్భానుసారము, తాలూకా న్యాయ సేవల కమిటీచే నిర్దిష్టపరచబడునంతమంది,--

(ఎ) పదవిలో ఉన్న లేక పదవీ విరమణ చేసిన న్యాయిక (జుడీషియల్) అధికారులతోను; మరియు

(బి) ఆ ప్రాంతమునకు చెందిన ఇతర వ్యక్తులతోను కూడివుండవలెను.

(3) సర్వోన్నత న్యాయస్థానపు న్యాయ సేవల కమిటీ ఏర్పాటు చేసిన లోక్ అదాలత్ ల కొరకు ఉప-పరిచ్ఛేదము (2)లోని ఖండము (బి)లో పేర్కొనబడిన ఇతర వ్యక్తుల అనుభవము మరియు అర్హతలు కేంద్ర ప్రభుత్వము భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించి విహితపరచునట్టివిగా ఉండును.

(4) ఉప-పరిచ్ఛేదము (3)లో పేర్కొనినవి కానట్టి ఇతర లోక్ అదాలత్‌ల కొరకు ఉప-పరిచ్ఛేదము (2)లోని ఖండము (బి)లో పేర్కొనబడిన ఇతర వ్యక్తుల అనుభవము మరియు అర్హతలు రాజ్య ప్రభుత్వము ఉన్నత న్యాయస్థానపు ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించి విహితపరచునట్టివిగా ఉండును.

(5) ఏ న్యాయస్థానము కొరకు లోక్ అదాలత్ ఏర్పాటు చేయబడినదో ఆ న్యాయ స్థానములో,-

(i) పెండింగులో ఉన్న ఏదేని కేసుకు; లేక

(ii) ఆ న్యాయస్థాన అధికారితా పరిధిలోనికి వచ్చు మరియు దాని సమక్షమునకు తేబడని ఏదేని విషయమునకు,

సంబంధించిన వివాదమును నిర్ధారించుటకు మరియు ఆ వివాద పక్షకారుల మధ్య రాజీ లేక పరిష్కారము కుదుర్చుటకు-

లోక్ అదాలత్‌కు అధికారిత ఉండును:

అయితే, ఏదేని శాసనము క్రింద రాజీచేయదగని అపరాధమునకు సంబంధించిన ఏదేని కేసు లేక విషయముల గురించి లోక్ అదాలత్‌కు ఎట్టి అధికారము ఉండదు.

లోక్ అదలత్‌లచే కేసుల సంజ్ఞానము.

20.(1) 19వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (5) యొక్క ఖండము (i)లో పేర్కొనిన ఏదేని కేసుకు సంబంధించి దాని పరిష్కారము కొరకు లోక్ అదాలత్ కు నిర్దేశించుటకై,-

(i)(ఎ) దాని యొక్క పక్షకారులు అంగీకరించిన యెడల; లేక

(బి) దాని యొక్క పక్షకారులలో ఒకరు న్యాయస్థానమునకు దరఖాస్తు పెట్టుకొనిన యెడల మరియు అట్టి పరిష్కారమునకు అవకాశములున్నవని అట్టి న్యాయ స్థానము ప్రథమ దృష్ట్యా అభిప్రాయపడినచో; లేక

(ii) అందలి విషయము లోక్ అదాలత్ సంజ్ఞానము చేయుటకు తగినదని న్యాయస్థానము అభిప్రాయపడినచో న్యాయస్థానము కేసును లోక్‌అదాలత్ కు నిర్దేశించవలెను:

ఆయితే, ఆకర్ణింపబడుటకు పక్షకారులకు యుక్తమైన అవకాశము నిచ్చిననే తప్ప, న్యాయస్థానముచే ఖండము (i) యొక్క ఉప-ఖండము (బి) లేక ఖండము (ii) క్రింద ఏ కేసు గాని లోక్ అదాలత్‌కు నిర్దేశించబడరాదు.

(2) తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనములో ఏమి ఉన్నప్పటికిని, 19వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద లోక్ అదాలత్‌ను ఏర్పాటు చేయు (నిర్వహించు)చున్న ప్రాధికార సంస్థ లేక కమిటీ, 19 వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (5) యొక్క ఖండము (ii)లో పేర్కొన్న ఏదేని విషయమునకు సంబంధించిన పక్షకారులలో ఎవరేని ఒకరి నుండి అట్టి విషయమును లోక్ అదాలత్ నిర్ణారించలసిన అవసరమున్నదని దరఖాస్తు అందిన మీదట ఆ విషయమును నిర్ధారణ చేయుట కొరకు, లోక్ అదాలత్‌కు నిర్దేశించ వచ్చును:

అయితే, ఆకర్ణింపబడుటకు అన్య పక్షకారుకు యుక్తమైన అవకాశము నిచ్చిననే తప్ప, ఏ విషయము గాని లోక్ అదాలత్ కు నిర్దేశించబడరాదు.

(3) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఏదేని కేసు లోక్ అదాలత్‌కు నిర్దేశించబడిన యెడల లేక ఉప-పరిచ్ఛేదము (2) క్రింద లోక్ అదాలత్‌కు నిర్దేశము చేయబడిన యెడల ఆ కేసును లేక ఆ విషయమును పరిష్కరించుటకు మరియు పక్షకారుల మధ్య రాజీ లేక పరిష్కారము కుదుర్చుటకు లోక్ అదాలత్ ఉపక్రమించవలెను.

(4) ప్రతి లోక్ అదాలత్, ఈ చట్టము క్రింద తన వద్దగల ఏదేని నిర్దేశమును నిర్ధారించునపుడు పక్షకారుల మధ్య రాజీ లేక పరిష్కారము కుదుర్చుటకు అత్యంత శీఘ్రముగా వ్యవహరించవలెను మరియు న్యాయం, సమాన ధర్మం, నిష్పాక్షికత మరియు ఇతర న్యాయ సూత్రములను అనుసరించవలెను.

(5) పక్షకారుల మధ్య రాజీ లేక పరిష్కారము కుదురుట సాధ్యపడదను కారణముపై లోక్ అదాలత్ అధినిర్ణయము చేయనియెడల శాసనము ప్రకారము పరిష్కారము కొరకు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఏ న్యాయస్థానము నుండి నిర్దేశము అందినదో దానికి కేసు రికార్డును వాపసు పంపవలెను.

(6) ఉప-పరిచ్ఛేదము (2) క్రింద నిర్దేశము చేయబడిన విషయములో, పక్షకారుల మధ్య రాజీ లేక పరిష్కారము కుదురుట సాధ్యపడదను కారణముపై లోక్ అధాలత్ అధినిర్ణయము చేయని యెడల, న్యాయస్థానములో ప్రత్యుపాయమును కోరవలసిందని పక్షకారులకు లోక్ అదాలత్ సలహా ఈయవలెను.

(7) కేసు రికార్డు ఉప-పరిచ్ఛేదము (5) క్రింద న్యాయస్థానమునకు వాపసు పంపబడిన యెడల, ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అట్టి నిర్దేశమునకు ముందు అది ఉన్న దశ నుండి అట్టి న్యాయస్థానము అట్టి కేసులో వ్యవహరించుటకు ఉపక్రమించవలెను.

లోక్ అదాలత్ యొక్క అధినిర్ణయము.

21.(1) లోక్ అదాలత్ యొక్క ప్రతి అధినిర్ణయమును సందర్భానుసారము, సివిలు న్యాయస్థానము యొక్క డిక్రీ, లేక ఏదేని ఇతర న్యాయస్థానమ యొక్క ఉత్తరువుగా భావించవలెను మరియు 20వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద తనకు నిర్దేశించబడిన ఒక కేసులో లోక్ అదాలత్ రాజీ లేక పరిష్కారము కుదిర్చిన యెడల, అట్టి కేసులో చెల్లించబడిన కోర్టు ఫీజును, కోర్టు ఫీజు చట్టము, 1870 క్రింద నిబంధించిన రీతిలో వాపసు చెల్లించవలెను.

1870లోని 7వ చట్టము.

(2) లోక్ అదాలత్ చేసిన ప్రతి అధినిర్ణయము అంతిమమైనదిగాను మరియు వివాద పక్షకారులందరిని బద్ధులను చేయునదిగాను ఉండును మరియు ఆ అధినిర్ణయముపై ఏ న్యాయస్థానమునకైనను అపీలు ఉండదు.

లోక్ అదాలత్‌ల అధికారములు. 1908లోని 5వ చట్టము.

22.(1) ఈ చట్టము క్రింద ఏదేని నిర్ధారణ చేయు నిమిత్తము లోక్ అదాలత్ లేదా శాశ్వత లోక్ అదాలత్, ఈ క్రింది విషయములకు సంబంధించి దావా విచారణ చేయునపుడు, సివిలు ప్రక్రియా స్మృతి, 1908 క్రింద సివిలు న్యాయస్థానములో నిహితమైయున్నట్టి అధికారములనే కలిగియుండును, అవేవనగా:-

(ఎ) ఎవరేని సాక్షిని సమనుచేసి, హాజరుపరిపించుట మరియు అతనితో ప్రమాణము చేయించి పరీక్షించుట;

(బి) ఏదేని దస్తావేజు ప్రకటీకరణ మరియు దాఖలు చేయుట;

(సి) అఫిడవిట్లపై సాక్ష్యము స్వీకరించుట;

(డి) ఏదేని పబ్లికు రికార్డు లేక దస్తావేజును లేక అట్టి రికార్డు లేక దస్తావేజు యొక్క నకలును ఏదేని న్యాయస్థానము లేక కార్యాలయము నుండి అపేక్షించుట; మరియు

(ఇ) విహితపరచబడునట్టి ఏవేని ఇతర విషయములు.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద గల అధికారముల వ్యాపకతకు భంగము కలుగకుండా ప్రతి లోక్‌అదాలత్ తన సమక్షమునకు వచ్చు ఏదేని వివాదమును నిర్ధారించు నిమిత్తము తన సొంత ప్రక్రియను నిర్దిష్టపరచుకొనుటకు కావలసిన అధికారములు కలిగివుండును.

1860లోని 45వ చట్టం. 1974లోని 2వ చట్టం.

(3) లోక్ అదాలత్ వద్ద గల అన్ని ప్రొసీడింగులు భారత శిక్షా స్మృతి యొక్క 193, 219 మరియు 228 పరిచ్ఛేదముల అర్థము లోపల న్యాయిక ప్రొసీడింగులుగా భావించబడవలెను మరియు ప్రతి లోక్‌అదాలత్ క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 యొక్క 195వ పరిచ్ఛేదము మరియు అధ్యాయము-XXVIల నిమిత్తము న్యాయస్థానముగా భావించబడవలెను.

## అధ్యాయము-VI ఏ

## వివాద పూర్వ రాజీ మరియు పరిష్కారము

నిర్వచనములు.

22ఏ. ఈ అధ్యాయము మరియు పరిచ్ఛేదములు 22 మరియు 23 యొక్క ప్రయోజనముల నిమిత్తము, సందర్భమును బట్టి అర్థము వేరుగనున్ననే తప్ప,-

(ఎ) "శాశ్వత లోక్‌అదాలత్" అనగా22-బీపరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఏర్పాటు చేయబడిన "శాశ్వత లోక్ అదాలత్" అని అర్థము;

(బి) "ప్రజోపయోగ సేవ" అనగా ఏదేని,-

(i) ఆకాశము, రోడ్డు లేక నీటి ద్వారా ప్రయాణీకులను లేదా సరుకులను తరలించుటకైన రవాణా సేవ; లేదా

(ii) తపాలా, తంతి లేక టెలిఫోను సేవ; లేక

(iii) ఏదేని సంస్థ ద్వారా ప్రజలకు శక్తి, వెలుతురు లేదా నీటి సరఫరా; లేక

(iv) ప్రజా పారిశుద్య వ్యవస్థ మరియు శుభ్రత; లేక

(v) ఆసుపత్రి లేదా ఔషధశాలలో సేవ; లేక

(vi) భీమా సేవ అని అర్థము. మరియు

ఇందులో కేంద్ర ప్రభుత్వం లేదా రాజ్య ప్రభుత్వం ప్రజాహితం దృష్ట్యా అధిసూచన ద్వారా ఈ అధ్యాయము క్రింద ప్రయోజనముల నిమిత్తము ప్రజోపయోగ సేవగా ప్రఖ్యానించిన, ఏదేని సేవ చేరియుండును.

శాశ్వత లోక్ అదాలత్‌ల ఏర్పాటు.

22. బీ (1) 19వ పరిచ్ఛేదములో ఏమున్నప్పటికినీ, కేంద్ర ప్రాధికార సంస్థ లేక సందర్భానుసారం ప్రతి రాజ్య ప్రాధికార సంస్థ, అధిసూచన ద్వారా అందులో నిర్ధిష్టపరచ బడినట్టి స్థలములలో మరియు ఒకటి లేక అంతకంటే ఎక్కువ ప్రజోపయోగ సేవలు విషయంలో మరియు అధిసూచనలో విహితపరచబడినట్టి ప్రాంతముల విషయంలో తన అధికారితను వినియోగించేందుకు శాశ్వత లోక్ అదాలతులను ఏర్పాటు చేయవచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అధిసూచింపబడు ప్రాంతమునకు ఏర్పాటు చేసిన ప్రతి శాశ్వత లోక్ అదాలత్ ఈ క్రింది వారితో కూడియుండవలెను,-

(ఎ) జిల్లా న్యాయాధీశుడు లేదా అదనపు జిల్లా న్యాయధీశుడు లేదా జిల్లా న్యాయాధీశుని కన్నా ఉన్నత హోదాలోనున్న లేక ఉండియుండిన వ్యక్తి, శాశ్వత లోక్ అదాలత్ ఛైర్మన్‌గా నుండవలెను; మరియు

(బి) కేంద్ర ప్రాధికార సంస్థ లేదా సందర్భానుసారము రాజ్య ప్రాధికార సంస్థ సలహాపై కేంద్ర ప్రభుత్వము లేదా సందర్భానుసారము రాజ్య ప్రభుత్వముచే నామనిర్దేశము చేయబడు ప్రజోపయోగ సేవలో తగినంత అనుభవము కలగిన ఇతర వ్యక్తులు ఇద్దరు;

అయితే వీరిని అట్టి శాశ్వత లోక్ అదాలత్ ను ఏర్పాటు చేయు కేంద్ర ప్రాధికార సంస్థ లేదా సందర్భానుసారము రాజ్య ప్రాధికార సంస్థ ద్వారా నియమించబడవలెను మరియు ఛైర్మను మరియు ఖండము (బి)లో పేర్కొనబడిన ఇతర వ్యక్తుల నియామకపు ఇతర షరతులు మరియు నిబంధనలు కేంద్ర ప్రభుత్వము ద్వారా విహితపరచబడునట్లుండ వలెను.

శాశ్వత లోక్ అదాలత్ కేసులను సంజ్ఞేయము చేయుట.

22సీ.(1) వివాదములోని ఎవరేని పక్షకారు, ఆ వివాదమును న్యాయస్థానము సమక్షమునందుంచుటకు పూర్వము దానిపై పరిష్కారము కొరకు శాశ్వత లోక్ అదాలత్ నకు దరఖాస్తు చేసుకొనవచ్చును:

అయితే శాశ్వత లోక్ అదాలత్, ఏదేని శాసనము క్రింద రాజీ కుదుర్చుటకు వీలుకాని అపరాధమునకు సంబంధించిన ఏదేని విషయములపై అధికారితను కలిగియుండదు:

అంతేగాక, శాశ్వత లోక్ అదాలత్, ఆస్తి విలువ పదిలక్షల రూపాయలకు మించిన వివాద విషయములో కూడా అధికారితను కలగియుండదు.

అయితే ఇంకనూ, కేంద్ర ప్రభుత్వము, కేంద్ర ప్రాధికార సంస్థ సంప్రదించి అధిసూచన ద్వారా, రెండవ వినాయింపులో నిర్దిష్టపరచిన పది లక్షల రూపాయల పరిమితిని పెంచవచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద శాశ్వత లోక్ అదాలత్‌కు దరఖాస్తు చేసుకొన్న మీదట, ఆ దరఖాస్తు సంబంధించిన ఏ పక్షకారుగాని, అదే వివాదములో ఏదేని న్యాయస్థాన అధికారితా పరిధిని వినియోగించరాదు.

(3) ఉప-పరిచ్ఛేదము (1)క్రింద శాశ్వత లోక్ అదాలత్ కు దరఖాస్తు చేసుకొనినపుడు, అది,-

(ఎ) దరఖాస్తులోని ప్రతి పక్షకారును, దరఖాస్తు క్రింది వివాదపు వాస్తవాలను మరియు స్వభావమును, అట్టి వివాదములో ముఖ్యాంశము లేదా వివాదాంశము మరియు అట్టి ముఖ్యాంశములు లేదా సందర్భానుసారము వివాదాంశములను సమర్థించు లేక విరోదించుటకు ఆధారమైన కారణాలను వివరిస్తూ ఒక వ్రాత పూర్వక వివరణను దాని సమక్షమునందుంచుటకు ఆదేశించవలెను మరియు అట్టి పక్షకారు అట్టి వాస్తవాలు మరియు కారణాలను రుజువుపరచుటకు సముచితమని భావించు ఏదేని దస్తావేజు లేక ఇతర సాక్ష్యమును అట్టి వివరణకు బదులుగా దాఖలు చేయవచ్చును మరియు దరఖాస్తు కొరకైన ప్రతి పక్షకారుకు అట్టి దస్తావేజు మరియు ఇతర సాక్ష్యము ఏదేని ఉన్నచో దాని యొక్క ప్రతితో సహా అట్టి వివరణ యొక్క ప్రతిని పంపవలెను;

(బి) రాజీ కుదుర్చు ప్రొసీడింగు యొక్క ఏ దశలోనైననూ తన సమక్షమున అదనపు వివరణను దాఖలు చేయవలసిందిగా దరఖాస్తు చేసుకొన్న ఎవరేని పక్షకారును కోరవచ్చును;

(సి) దరఖాస్తు కొరకైన పక్షకారు నుండి అందిన ఏదేని దస్తావేజు లేక వివరణను, ఇతర పక్షకారు దానికి సమాధానమునిచ్చుటకు వీలుగా, అట్టి ఇతర పక్షకారుకు తెలియపరచవలెను.

(4) ఉప-పరిచ్ఛేదము (3) క్రింద ఏదేని వివరణ, అదనపు వివరణ మరియు సమాధానమును శాశ్వత లోక్ అదాలత్ సంతృప్తి మేరకు దాఖలు చేసినపుడు, అది వివాదమునకు గల కారణములను పరిగణనలోనికి తీసుకొని, తాను సముచితమని

భావించునట్టి రీతిలో దరఖాస్తు కొరకైన పక్షకారుల మధ్య రాజీకుదుర్చు ప్రొసీడింగ ను నిర్వహించ వలెను.

(5) ఉప-పరిచ్ఛేదము (4)క్రింద రాజీకుదుర్చు ప్రొసీడింగులు నిర్వహించునపుడు, పక్షకారులు స్వతంత్రముగాను మరియు నిష్పక్షపాత రీతిలో వివాదమును సామరస్యముగా పరిష్కరించుకొనుటకు వారు చేయు ప్రయత్నంలో శాశ్వత లోక్ అదాలత్ వారికి సహాయమునందించవలెను.

(6) దరఖాస్తుకు సంబంధించి వివాదము యొక్క రాజీలో శాశ్వత లోక్ అదాలత్‌కు సద్భావముతో సహకరించుటకు మరియు సాక్ష్యము మరియు ఇతర సంబంధిత దస్తావేజులను తన సమక్షమునందుంచుటకు శాశ్వత లోక్ అదాలత్ ఇచ్చిన ఆదేశములను పాటించుట దరఖాస్తు లోనివైన పక్షకారుల బాధ్యతయై యుండును.

(7) సదరు రాజీ కుదుర్చు ప్రొసీడింగులలో, పక్షకారులకు ఆమోదమైనట్టి ప్రొసీడింగులలో పరిష్కారపు కారణాలు ఉన్నవని శాశ్వత లోక్ అదాలత్ అభిప్రాయపడిన-పుడు, తాను వివాద పరిష్కారమునకు వీలు కల్పించు షరతులను రూపొందించవచ్చును మరియు వాటిని సంబంధిత పక్షకారులకు వారి అభిప్రాయముల కొరకు ఇవ్వవలెను మరియు వివాద పరిష్కారముపై పక్షకారులు అంగీకారమునకు వచ్చిన సందర్భములో, వారు పరిష్కారపు ఒప్పందముపై సంతకము చేయవలెను మరియు శాశ్వత లోక్ అదాలత్ అందులోని షరతులకు లోబడి అధినిర్ణయము చేయవలెను మరియు సంబంధిత ప్రతి పక్షకారుకు దాని యొక్క ప్రతిని ఇవ్వవలెను.

(8) ఉప-పరిచ్ఛేదము (7) క్రింద పక్షకారులు ఒప్పందము కుదుర్చుకొనుటలో విఫలమైనపుడు వివాదము ఏ అపరాధముతోనూ సంబంధము లేని యెడల, శాశ్వత లోక్ అదాలత్ ఆ వివాదమును నిర్ణయించవచ్చును.

శాశ్వత లోక్ అదాలత్ ప్రక్రియ.

22 డీ. శాశ్వత లోక్ అదాలత్, ఈ చట్టము క్రింద రాజీ కుదుర్చు ప్రొసీడింగులను నిర్వహించునపుడు లేదా వివాదమును యోగ్యతను బట్టి నిర్ణయించునపుడు, సహజ న్యాయం, లక్ష్యము, నిష్పక్షపాతము, సమధర్మము ఇతర న్యాయిక సూత్రములను పాటించ వలెను మరియు సివిలు ప్రక్రియా స్మృతి, 1908 మరియు భారత సాక్ష్య చట్టము, 1872లకు బద్ధమైయుండరాదు.

1908లోని 5వ చట్టము. 1872లోని 1వ చట్టము.

శాశ్వత లోక్ అదాలత్ అధినిర్ణయం అంతిమమైనది.

22 ఈ.(1) ఈ చట్టము క్రింద యోగ్యతపై గాని లేక పరిష్కార ఒప్పందం యొక్క షరతులపై గాని శాశ్వత లోక్ అదాలత్ చేసిన ప్రతి అధినిర్ణయము అంతిమమైనది మరియు అందులోని పక్షకారులందరిపై మరియు వారి క్రింద క్లెయిము చేయు వ్యక్తులపై బద్ధమై యుండును.

(2) ఈ చట్టము క్రింది శాశ్వత లోక్ అదాలత్ యొక్క ప్రతి అధినిర్ణయము సివిలు న్యాయస్థానపు డిక్రీవలె భావించబడవలెను.

(3) ఈ చట్టము క్రింద శాశ్వత లోక్అదాలత్ చే చేయబడిన అధినిర్ణయము, శాశ్వత లోక్ అదాలత్‌లోనున్న వ్యక్తుల మెజారిటీ అధినిర్ణయము అగును.

(4) ఈ చట్టము క్రింద శాశ్వత లోక్ అదాలత్ చేసిన ప్రతి అధినిర్ణయము అంతిమమైనది మరియు దీనిని ఏదేని మౌలిక వ్యాజ్యము, దరఖాస్తు లేక అమలు ప్రొసీడింగులలో ప్రశ్నించబడరాదు.

(5) శాశ్వత లోక్ అదాలత్ చేసిన ఏదేని అధినిర్ణయమును, స్థానిక అధికారితా పరిధి గలిగిన సివిలు న్యాయస్థానమునకు పంపవచ్చును. మరియు అట్టి సివిలు న్యాయ స్థానము, ఆ న్యాయ స్థానము చేసిన డిక్రీగా భావించి అమలుపరచవలెను.

## అధ్యాయము - VII

## వివిధములు

ప్రాధికార సంస్థలు, కమిటీలు మరియు లోక్అదాలత్‌ల సభ్యులు మరియు సిబ్బంది పబ్లిక్ సేవకులై ఉండుట. 1860లోని 45వ చట్టము.

23. కేంద్ర ప్రాధికార సంస్థ, రాజ్య ప్రాధికార సంస్థలు, జిల్లా ప్రాధికార సంస్థలు, సర్వోన్నత న్యాయస్థానపు న్యాయ సేవల కమిటి, ఉన్నత న్యాయస్థానపు న్యాయ సేవల కమిటీలు, తాలూకా న్యాయ సేవల కమిటీల సభ్య-కార్యదర్శి లేక, సందర్భానుసారము, కార్యదర్శితోసహా సభ్యులు మరియు అట్టి ప్రాధికార సంస్థల కమిటీల యొక్క అధికారులు, ఇతర ఉద్యోగులు మరియు లోక్ అదాలత్ సభ్యులు లేక శాశ్వత లోక్ అదాలత్ లోని వ్యక్తులు భారత శిక్షా స్మృతి యొక్క 21వ పరిచ్ఛేదపు అర్థము లోపల పబ్లిక్ సేవకులుగా భావించ బడవలెను.

సద్భావముతో తీసుకొనిన చర్యకు రక్షణ.

24. ఈ చట్టపు నిబంధనల లేక వాటి క్రింద చేసిన ఏదేని నియమము లేక వినియమము క్రింద సద్భావముతో చేసిన లేక చేయుటకు ఉద్దేశించిన దేని కొరకైనను-

(ఎ) కేంద్ర ప్రభుత్వము లేక రాజ్య ప్రభుత్వము;

(బి) కేంద్ర ప్రాధికార సంస్థ యొక్క పేట్రన్-ఇన్-ఛీఫ్, కార్యనిర్వాహక ఛైర్మను, సభ్యులు లేక సభ్య-కార్యదర్శి లేక అధికారులు లేక ఇతర ఉద్యోగుల;

(సి) రాజ్య ప్రాధికార సంస్థ యొక్క పేట్రన్-ఇన్-ఛీఫ్, కార్య నిర్వాహక ఛైర్మను, సభ్యులు, సభ్య-కార్యదర్శి లేక అధికారులు లేక ఇతర ఉద్యోగుల;

(డి) సర్వోన్నత న్యాయస్థానపు న్యాయ సేవల కమిటీ యొక్క, ఉన్నత న్యాయ స్థానపు న్యాయ సేవల కమిటీల యొక్క, తాలూకా న్యాయసేవల కమిటీల యొక్క లేక జిల్లా ప్రాధికార సంస్థ యొక్క ఛైర్మను, కార్యదర్శి, సభ్యులు లేక అధికారులు లేక ఇతర ఉద్యోగుల; లేక

(ఇ) ఉపఖండము (బి) నుండి (డి)లలో పేర్కొనిన పేట్రన్-ఇన్-ఛీఫ్, కార్య నిర్వాహక ఛైర్మను, సభ్యుడు, సభ్య-కార్యదర్శులలో ఎవరిచేనైనను ప్రాధికారమొసగబడిన ఎవరేని ఇతర వ్యక్తి;

పై ఎట్టి దావా, అభియోగము లేక ఇతర శాసనిక చర్య ఉండదు.

ఈ చట్టము అధిగమించు ప్రభావము కలిగియుండుట.

25. తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనములో లేక ఈ చట్టము కాకుండ ఏదేని ఇతర శాసనము రీత్యా ప్రభావము కలిగియున్న ఏదేని లిఖితములో ఇందుకు అసంగతముగా ఏమి ఉన్నప్పటికిని, ఈ చట్టపు నిబంధనలు అమలు కలిగివుండును.

చిక్కులను తొలగించు అధికారము.

26.(1) ఈ చట్టపు నిబంధనలను అమలుపరచుటలో ఏదేని చిక్కు ఏర్పడినచో, కేంద్ర ప్రభుత్వము, అధికారిక రాజపత్రములో ప్రచురించిన ఉత్తరువు ద్వారా, ఆ చిక్కును తొలగించుటకు అవసరమని లేక ఉపయుక్తమని తమకు తోచునట్లు, ఈ చట్టపు నిబంధనలకు అసంగతము కానట్టి నిబంధనలను చేయవచ్చును:

అయితే, ఈ చట్టము రాష్ట్రపతి ఆమోదము పొందు తేదీ నుండి రెండు సంవత్సరముల కాలావధి గడచిన తరువాత, అట్టి ఉత్తరువు ఏది చేయబడరాదు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేసిన ప్రతి ఉత్తరువును, దానిని చేసిన తరువాత వీలైనంత త్వరలో, పార్లమెంటు యొక్క ప్రతి సదనము సమక్షమున ఉంచవలెను.

నియమములు చేయుటకు కేంద్ర ప్రభుత్వము యొక్క అధికారము.

27.(1) కేంద్ర ప్రభుత్వము, భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించి, ఈ చట్టపు నిబంధనలను నెరవేర్చు నిమిత్తము అధిసూచన ద్వారా నియమములు చేయవచ్చును.

(2) ప్రత్యేకించియు మరియు పై అధికారము యొక్క వ్యాపకతకు భంగము కలుగకుండాను, అట్టి నియమములు ఈ క్రింది అన్ని లేక ఏవేని విషయముల గురించి నిబంధించవచ్చును అవేవనగా:-

(ఎ) 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) యొక్క ఖండము (సి) క్రింద కేంద్ర ప్రాధికార సంస్థ యొక్క ఇతర సభ్యుల సంఖ్య, అనుభవము మరియు అర్హతలు;

(బి) 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద కేంద్ర ప్రాధికార సంస్థ సభ్య-కార్యదర్శి యొక్క అనుభవము, అర్హతలు మరియు అతని అధికారములు, కృత్యములు;

(సి) 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4) క్రింద కేంద్ర ప్రాధికార సంస్థ సభ్యులు, సభ్య-కార్యదర్శి యొక్క పదవీ కాలావధి మరియు అందుకు సంబంధించిన ఇతర షరతులు;

(డి) 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (5) క్రింద కేంద్ర ప్రాధికార సంస్థ అధికారులు, ఇతర ఉద్యోగుల సంఖ్య;

(ఇ) 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (6) క్రింద కేంద్ర ప్రాధికార సంస్థ అధికారులు, ఇతర ఉద్యోగుల సేవా షరతులు, జీతభత్యములు;

(ఎఫ్) 3ఏ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2)లోని ఖండము (బి) క్రింద సర్వోన్నత న్యాయస్థానపు న్యాయ సేవల కమిటీ సభ్యుల సంఖ్య, అనుభవము మరియు అర్హతలు;

(జి) 3ఏ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద సర్వోన్నత న్యాయస్థానపు న్యాయ సేవల కమిటీ కార్యదర్శి యొక్క అనుభవము మరియు అర్హతలు;

(హెచ్) 3ఏ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (5) క్రింద సర్వోన్నత న్యాయస్థానపు న్యాయ సేవల కమిటీ అధికారుల, ఉద్యోగుల సంఖ్య మరియు ఆ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (6) క్రింద వారి సేవా షరతులు, వారికి చెల్లించవలసిన జీత భత్యములు;

(ఐ) కేసు సర్వోన్నత న్యాయస్థానము సమక్షమున ఉన్నచో, 12వ పరిచ్ఛేదపు ఖండము (హెచ్) క్రింద న్యాయ సేవలు పొందుటకు ఒక వ్యక్తికి హక్కు కలిగించుటకు అతని వార్షిక ఆదాయ గరిష్ఠ పరిమితి;

(జె) కేంద్ర ప్రాధికార సంస్థ, రాజ్య ప్రాధికార సంస్థ, లేక జిల్లా ప్రాధికార సంస్థ యొక్క అక్కౌంట్లు 18వ పరిచ్ఛేదము క్రింద నిర్వహించబడవలసిన రీతి;

(కె) 19వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3)లో నిర్దిష్టపరచిన సర్వోన్నత న్యాయ స్థానపు న్యాయ సేవల కమిటీ ఏర్పాటు చేసిన లోక్ అదాలత్‌ల యొక్క ఇతర వ్యక్తుల అనుభవము మరియు అర్హతలు;

(ఎల్) 22వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)యొక్క ఖండము (ఇ) క్రింది ఇతర విషయములు;

(ఎల్ఏ) 22-బీ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద ఛైర్మను మరియు ఇతర వ్యక్తుల నియామకమునకైన ఇతర షరతులు మరియు నిబంధనలు;

(ఎమ్) విహితపరచవలసిన లేక విహితపరచదగు ఏదేని ఇతర విషయము.

నియమములు చేయుటకు రాజ్య ప్రభుత్వము యొక్క అధికారము.

28. (1) రాజ్య ప్రభుత్వము, ఉన్నత న్యాయస్థానపు ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించి, ఈ చట్టపు నిబంధనలను నెరవేర్చు నిమిత్తము అధిసూచన ద్వారా నియమములు చేయవచ్చును.

(2) ప్రత్యేకించియు మరియు పై అధికారము యొక్క వ్యాపకతకు భంగము కలుగకుండాను, అట్టి నియమములు, ఈ క్రింది అన్ని లేక ఏవేని విషయములను గురించి నిబంధించవచ్చును, అవేవనగా:-

(ఎ) 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) యొక్క ఖండము (సి) క్రింద రాజ్య ప్రాధికార సంస్థ యొక్క ఇతర సభ్యుల సంఖ్య, అనుభవము మరియు అర్హతలు;

(బి) 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద రాజ్య ప్రాధికార సంస్థ సభ్య-కార్యదర్శి యొక్క అధికారములు మరియు కృత్యములు;

(సి) 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4) క్రింద రాజ్య ప్రాధికార సంస్థ సభ్యుల మరియు సభ్య-కార్యదర్శి యొక్క పదవీ కాలావధి మరియు అందుకు సంబంధించిన ఇతర షరతులు;

(డి) 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (5) క్రింద రాజ్య ప్రాధికార సంస్థ అధికారులు మరియు ఇతర ఉద్యోగుల సంఖ్య;

(ఇ) 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (6) క్రింద రాజ్య ప్రాధికార సంస్థ అధికారులు మరియు ఇతర ఉద్యోగుల సేవా షరతులు, వారి జీతభత్యములు;

(ఎఫ్) 8ఏ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3)క్రింద ఉన్నత న్యాయస్థానపు న్యాయ సర్వీసుల కమిటీ కార్యదర్శి యొక్క అనుభవము మరియు అర్హతలు;

(జి) 8ఏ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (5) క్రింద ఉన్నత న్యాయస్థానపు న్యాయ సేవల కమిటీ అధికారులు మరియు ఉద్యోగుల సంఖ్య మరియు ఆ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (6) క్రింద వారి సేవా షరతులు, వారికి చెల్లించదగు జీత భత్యములు;

(హెచ్) 9వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) యొక్క ఖండము (బి) క్రింద జిల్లా ప్రాధికార సంస్థ యొక్క సభ్యుల సంఖ్య, అనుభవము మరియు అర్హతలు;

(ఐ) 9వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (5) క్రింద జిల్లా ప్రాధికార సంస్థ యొక్క అధికారులు మరియు ఇతర ఉద్యోగుల సంఖ్య;

(జె) 9 పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (6) క్రింద జిల్లా ప్రాధికార సంస్థ యొక్క అధికారులు మరియు ఇతర ఉద్యోగుల సేవా షరతులు, వారి జీతభత్యములు;

(కె) 11ఏ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) యొక్క ఖండము (బి) క్రింద తాలూకా న్యాయ సేవల కమిటీ యొక్క సభ్యుల సంఖ్య, అనుభవము మరియు అర్హతలు;

(ఎల్) 11ఏ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద తాలూకా న్యాయ సేవల కమిటీ యొక్క అధికారులు మరియు ఇతర ఉద్యోగుల సంఖ్య;

(ఎమ్) 11ఏ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4) క్రింద తాలూక న్యాయ సేవల కమిటీ యొక్క అధికారులు మరియు ఇతర ఉద్యోగుల సేవా షరతులు మరియు జీత భత్యములు;

(ఎన్) కేసు సర్వోన్నత న్యాయస్థానములో కాక ఇతర న్యాయస్థానపు సమక్షంలో ఉన్నచో 12వ పరిచ్ఛేదపు ఖండము (హెచ్) క్రింద న్యాయ సేవలు పొందు హక్కు ఒక వ్యక్తికి కలిగించుటకు అతని వార్షిక ఆదాయ గరిష్ఠ పరిమితి;

(ఒ) 19వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4) లో పేర్కొన్నవికాక ఇతర లోక్ అదాలత్‌ల యొక్క ఇతర వ్యక్తుల అనుభవము మరియు అర్హతలు;

(పి) విహితపరచవలసిన లేక విహితపరచదగు ఏదేని ఇతర విషయము.

వినియమములు చేయుటకు కేంద్ర ప్రాధికార సంస్థ యొక్క అధికారము.

29.(1) ఈ చట్టపు నిబంధనలను అమలుపరచు నిమిత్తము నిబంధన అవసరము లేక ఉపయుక్తము అయిన అన్ని విషయములను నిబంధించుటకుగాను ఈ చట్టపు నిబంధనలకు మరియు దాని క్రింద చేయబడిన నియమములకు అసంగతముగా లేకుండ కేంద్ర ప్రాధికార సంస్థ అధిసూచన ద్వారా వినియమములను చేయవచ్చును.

(2) ప్రత్యేకించుయు, మరియు పై అధికారము యొక్క వ్యాపకతకు భంగము వాటిల్లకుండాను, అట్టి వినియమములు ఈ క్రింది అన్నీ లేక ఏవేని విషయములను గురించి నిబంధించవచ్చును, అవేవనగా:-

(ఎ) 3ఏ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద సర్వోన్నత న్యాయ స్థానపు న్యాయ సేవల కమిటీ యొక్క అధికారములు మరియు కృత్యములు;

(బి) 3ఏ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4) క్రింద సర్వోన్నత న్యాయ స్థానపు న్యాయసేవల కమిటీ సభ్యుల మరియు కార్యదర్శి యొక్క పదవీ కాలావధి మరియు అందుకు సంబంధించిన ఇతర షరతులు.

వినియమములు చేయుటకు రాజ్య ప్రాధికార సంస్థ యొక్క అధికారము.

29ఏ.(1) ఈ చట్టపు నిబంధనలను అమలుపరచు నిమిత్తము అవసరము లేక ఉపయుక్తము అయిన అన్ని విషయములను నిబంధించుటకుగాను, ఈ చట్టపు నిబంధనలకు మరియు దాని క్రింద చేయబడిన నియమములకు అసంగతముగా లేకుండా రాజ్య ప్రాధికార సంస్థ అధిసూచన ద్వారా వినియమములను చేయవచ్చును.

(2) ప్రత్యేకించియు మరియు పై అధికారిత యొక్క వ్యాపకతకు భంగము వాటిల్లకుండాను, అట్టి వినియమములు ఈ క్రింది అన్నీ లేక ఏవేని విషయములను గురించి నిబంధించవచ్చును, అవేవనగా:-

(ఎ) 7వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) యొక్క ఖండము (డి) క్రింద రాజ్య ప్రాధికార సంస్థ నిర్వర్తించవలసియుండునట్టి ఇతర కృత్యములు;

(బి) 8ఏ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఉన్నత న్యాయ స్థానపు న్యాయ సేవల కమిటీ యొక్క అధికారములు మరియు కృత్యములు;

(సి) 8ఏ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) యొక్క ఖండము (బి) క్రింద ఉన్నత న్యాయస్థానపు న్యాయ సేవల కమిటీ యొక్క సభ్యుల సంఖ్య, అనుభవము, మరియు అర్హతలు;

(డి) 8ఏ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4) క్రింద ఉన్నత న్యాయస్థానపు న్యాయ సేవల కమిటీ యొక్క సభ్యులు మరియు కార్యదర్శి యొక్క పదవీ కాలావధి మరియు అందుకు సంబంధించిన ఇతర షరతులు;

(ఇ) 9వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4) క్రింద జిల్లా ప్రాధికార సంస్థ సభ్యులు మరియు కార్యదర్శి యొక్క పదవీ కాలావధి మరియు అందుకు సంబంధించిన ఇతర షరతులు;

(ఎఫ్) 8ఏ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) యొక్క ఖండము (బి) క్రింద ఉన్నత న్యాయస్థానపు న్యాయ సేవల కమిటీ యొక్క సభ్యుల సంఖ్య, అనుభవము మరియు అర్హతలు;

(జి) 10వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) యొక్క ఖండము (సి) క్రింద జిల్లా ప్రాధికార సంస్థ నిర్వర్తించవలసియుండునట్టి ఇతర కృత్యములు;

(హెచ్) 11ఏ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద తాలూకా న్యాయ సేవల కమిటీ యొక్క సభ్యులు మరియు కార్యదర్శి యొక్క పదవీ కాలావధి మరియు అందుకు సంబంధించిన షరతులు.

నియమములను మరియు వినియమ-ములను ఉంచుట.

30. (1) కేంద్ర ప్రభుత్వము ఈ చట్టము క్రింద చేసిన ప్రతి నియమమును దాని క్రింద కేంద్ర ప్రాధికార సంస్థ చేసిన ప్రతి వినియమమును దానిని చేసిన పిమ్మట వీలైనంత శీఘ్రముగా పార్లమెంటు అధివేశనములో ఉన్నప్పుడు మొత్తము ముప్పది దినముల కాలావధి పాటు దాని ప్రతియొక సదనము సమక్షమున ఉంచవలెను. అట్టి కాలావధి ఒకే అధివేశనములోగాని వరుసగా వచ్చు రెండు లేక అంతకు ఎక్కువ అధివేశనములలోగాని చేరియుండవచ్చును. పైన చెప్పినట్టి అధివేశనము లేక వరుసగా వచ్చు అధివేశనములకు అవ్యవహితానంతర అధివేశనము ముగియుటకు పూర్వము ఉభయ సదనములు ఆ నియమములో లేక వినియమములో ఏదేని మార్పు చేయుటకు అంగీకరించినచో లేక ఆ నియమమును లేక వినియమమును చేయరాదని ఉభయ సదనములు అంగీకరించినచో అటుపిమ్మట ఆ నియమము లేక వినియమము అట్లు మార్పుచేసిన రూపములో మాత్రమే ప్రభావము కలిగి యుండును, లేక సందర్భానుసారము ఎట్టి ప్రభావము కలిగియుండదు; అయినప్పటికిని అట్టి ఏదేని మార్పు గాని లేక రద్దు గాని అంతకు పూర్వము ఆ నియమము లేక వినియమము క్రింద చేసియుండిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

(2) రాజ్య ప్రభుత్వము ఈ చట్టము క్రింద చేసిన ప్రతి నియమమును మరియు దాని క్రింద రాజ్య ప్రాధికార సంస్థ చేసిన ప్రతి వినియమమును దానిని చేసిన పిమ్మట వీలైనంత శీఘ్రముగా రాజ్య శాసనసభ సమక్షమున ఉంచవలెను.